

# పల్లె వెలుగు


తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510






Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 281 | పేజీలు - 08 | వెల - 05/- | బుధవారం 07-10-2026


## రాజధాని పనులపై నిర్మాణ సంస్థలతో

# సీఎం సమీక్ష



- నెలకు రూ.2 వేల కోట్ల విలువైన పనులు చేయాలని సీఎం సూచన
- కేంద్రంతో సమన్వయం చేసుకుని ఔటర్ రింగ్ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని ముఖ్యమంత్రి ఆదేశం

అమరావతి, అక్టోబర్ 6: రాజధాని అమరావతిలో నెలకు రూ. 2 వేల కోట్ల విలువైన పనులు జరిగేలా ప్రణాళికతో పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాజధాని అమరావతి పనులపై క్యాంపు కార్యాలయంలో మంగళవారం అధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో సీఎం నెలవారీ సమీక్ష నిర్వహించారు. రాజధాని పరిధిలో చేపట్టిన 152 ప్రాజెక్టుల్లో 41 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని మంత్రి నారాయణ తెలిపారు. పనుల పరోగతిని, ఆయా ప్రాజెక్టుల స్థితిగతులను అధికారులు వివరించారు. గడిచిన నెలలో రాజధానిలో రూ. 1,345 కోట్ల విలువైన పనులు చేసినట్టు చెప్పారు. వీటిని రూ. 2 వేల కోట్లకు తీసుకువెళ్లాలని సీఎం అన్నారు. రాజధాని నిర్మాణంతో పాటు...

మిగతా 2లో

## 100 కోట్ల ప్రయాణాలతో

## 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత.. చంద్రబాబు హర్షం

- స్త్రీశక్తి పథకం కింద 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలు పూర్తి
- రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం
- ఈ పథకం ద్వారా మహిళలకు రూ.3,550 కోట్ల ఆదా జరిగిందన్న సీఎం
- మహిళలతో పాటు ఆర్టీసీ సిబ్బందిక



## 45 ఎకరాల భూముల గుర్తింపునకు సర్వే నోటిఫికేషన్

- వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటుకు సీఎం సూచన
- రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలి
- మల్లన్నసాగర్ నీటి అక్రమ వినియోగంపై చర్యలు
- రికార్డుల్లో 388 ఎకరాలు.. క్షేత్రస్థాయిలో 343 ఎకరాలు



సిద్దిపేట: సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల పరిధిలో రికార్డుల్లో ఉన్న భూములకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూములకు మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉన్నందున వాటి గుర్తింపునకు వెంటనే సర్వే నోటిఫికేషన్ జారీ చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత నెల 16న శాసనసభలో జరిగిన చర్చ సందర్భంగా ఈ భూములపై విచారణకు సీఎం ఆదేశించారు. ఈ విచారణ పురోగతిపై ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోదీ పెవిలియన్‌లో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, భూ అక్రమాలపై విచారణకు ఏర్పాటు చేసిన కమిటీ,

మిగతాది 2లో



## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి

# ఆహ్వానించిన కవిత

- ప్రజాసేవ చేసేందుకు మాజీ మావోలు తమ పార్టీలో చేరాలన్న కవిత
- వేములవాడ ఆలయంలో మేత, నీరు లేక గోవులు మరణిస్తున్నాయని ఆవేదన
- కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని వ్యాఖ్య

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈరోజు వేములవాడలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జనజీవన స్రవంతిలో కలిసిన మాజీ మావోయిస్టులు ప్రజాసేవ చేసేందుకు తమ పార్టీలో చేరాలని ఆహ్వానించారు. వారి రాకతో తమ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# 6 నెలల్లో 4,400 ఆరోగ్య మందిరాలు!

- ఇందులో ఈ ఏడాది చివరి నాటికి 2,700 కేంద్రాల నూతన భవనాలు సిద్ధం
- 24 జిల్లాల్లో 267 కొత్త కేంద్రాలు ఏకకాలంలో ప్రారంభం
- గుడివాడ డివిజన్ జనార్ధనపురం గ్రామంలో మంత్రి శ్రీ సత్యకుమార్ చేతుల మీదగా జరిగిన రాష్ట్రస్థాయి ప్రారంభ కార్యక్రమం
- గ్రామానికే వైద్యం తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో అరుదైన ఘట్టం ఆవిష్కరణ

గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ డివిజన్‌లోని జనార్దనపురంలో నూతన విలేజ్

మిగతాది 2లో



## హర్మూజ్ జలసంధిలో

# నౌకపై దాడి..

- హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై మరోసారి దాడి
- పనామా నౌకపై దాడిలో 11 మంది భారతీయులకు గాయాలు
- గాయపడిన సిబ్బందిని ఒమన్ ఆసుపత్రికి తరలించి చికిత్స
- నౌకలపై దాడులను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం
- ఈ దాడులు వెంటనే ఆగాలని, శాంతిని నెలకొల్పాలని భారత్ డిమాండ్



ఒమన్ తీరంలోని హర్మూజ్ జలసంధిలో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ జలసంధి గుండా ప్రయాణిస్తున్న పనామా జెండాతో కూడిన 'ఎంటీ ఆన్ పీస్' అనే వాణిజ్య నౌకపై మంగళవారం రాకెట్ దాడి జరిగింది.

# భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్



# తమిళనాడు సీఎం

## విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు

- తమిళనాడు సీఎం విజయ్‌తో టీడీపీ ఎంపీల బృందం భేటీ
- విజయవాడలో జరిగే 'విజయవాడ ఉత్సవ్'కు ప్రత్యేక ఆహ్వానం
- సీఎం విజయ్ వినయం, ఆప్యాయత ఆకట్టుకున్నాయని ట్వీట్



లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో విజయ్‌ని కలిసిన పలువురు ఎంపీలు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను తెలుగుదేశం పార్టీ ఎంపీల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. విజయవాడలో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్'కు ఆయనను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించింది.

మిగతాది 2లో

## సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్..

- దక్షిణ రాష్ట్రాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో భారీ ఆపరేషన్
- సైబర్ నేరగాళ్లకు మ్యూల్ ఖాతాలు అందిస్తున్న 100 మందికి పైగా అరెస్ట్
- ఏపీ, తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో ఏకకాలంలో సోదాలు
- హైదరాబాద్ డాక్టర్‌ను మోసం చేసి రూ.11 కోట్లు కాజేసిన కేసులో దర్యాప్తు



సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఉక్కుపాదం మోపింది. గత రెండు వారాలుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా పలు దక్షిణ రాష్ట్రాల్లో చేపట్టిన మెగా ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఏజెంట్లను అరెస్టు

## సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై

# ఆరోపణలు!

: బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ అరెస్ట్



- సికింద్రాబాద్ మెడికవర్ ఆసుపత్రి వద్ద బ్యానర్లు ఏర్పాటు చేశారన్నది ప్రధాన ఆరోపణ
- ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకే అరెస్ట్ చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శ
- ఈ ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద బ్యానర్లు ఏర్పాటు చేసిన కేసులో భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేత, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతిలో బ్యానర్లు

మిగతాది 2లో

# సీఎం రేవంత్ రెడ్డి కుటుంబంపై ఆరోపణలు

మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌ను గోపాలపురం పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని మెడికవర్ ఆసుపత్రి వద్ద అభ్యంతరకర రీతిలో బ్యానర్లు ప్రదర్శించారన్న అభియోగంపై ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు.
ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం, మెడికవర్ ఆసుపత్రికి సంబంధించి రూ. 13,200 కోట్ల మేర ఆర్థిక లావాదేవీలు జరిగాయని ఆరోపిస్తూ క్రిశాంక్ తన అనుచరులతో కలిసి ఆసుపత్రి వెలుపల బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ముఖ్యమంత్రి చిత్రపటాన్ని ఉపయోగిస్తూ, ఆయనకు అభినందనలు తెలుపుతున్నట్లుగా వ్యంగ్యంగా వీటిని రూపొందించారు. దీనిపై కాంగ్రెస్ నాయకుడు మెట్టు సాయి కుమార్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్), సైబర్ క్రైమ్ విభాగాలకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు అక్టోబర్ 5న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రిశాంక్, 'వీ= మీడియా తెలంగాణ" ప్రతినిధులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 353(2), 352 కింద కేసులు నమోదయ్యాయి.
అరెస్టుకు ముందు క్రిశాంక్ ఈ వ్యవహారంపై స్పందిస్తూ, వివాదాస్పద లావాదేవీల ద్వారా నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కుటుంబానికి చెందిన వ్యాపార ఆస్తులు, ఆర్థిక లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే కేసులో గతంలో బీఆర్ఎస్ నాయకులు సాయికిరణ్, వినీత్‌లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.
క్రిశాంక్ అరెస్టును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి అవినీతిని ప్రశ్నించినందుకే కక్షపూరితంగా క్రిశాంక్‌ను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను నిరంతరం ఎండగడుతూనే ఉంటామని ఆయన సోషల్ మీడియా వేదికగా స్పష్టం చేశారు.
మరోవైపు బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ప్రభుత్వం, కాంగ్రెస్ నేతలు కొట్టిపారేశారు. ముఖ్యమంత్రి కుటుంబానికి మెడికవర్ ఆసుపత్రితో ఎటువంటి వ్యాపార సంబంధాలు లేవని తెలంగాణ ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. తాజా అరెస్టు పరిణామాలతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శలు మరింత ముదిరాయి.

# సైబర్ బ్యూరో మెగా ఆపరేషన్..

చేసింది. సైబర్ మోసగాళ్లకు 'మ్యూల్' బ్యాంకు ఖాతాలు, కేవైసీ పత్రాలు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలపై వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో బ్యూరో ప్రత్యేక బృందాలు సోదాలు నిర్వహించాయి. నిందితుల నుంచి మ్యూల్ ఖాతాలకు సంబంధించిన డెబిట్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్‌లను స్వాధీనం చేసుకున్నారు. దేశవ్యాప్తంగా నమోదైన అనేక సైబర్ క్రైమ్ కేసులతో ఈ నెట్‌వర్క్‌కు సంబంధాలు ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ఓ వైద్యుడిని మోసం చేసి రూ. 11 కోట్లు కాజేసిన కేసు దర్యాప్తులో ఈ అరెస్టులు కీలకంగా మారాయి. బాధితుడి నుంచి దోచుకున్న డబ్బును ఈ మ్యూల్ ఖాతాల్లోకే బదిలీ చేసినట్లు అధికారులు గుర్తించారు. అరెస్ట్ అయిన వారందరినీ ట్రాన్సిట్ వారెంట్లపై హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. ఈ మోసాల వెనుక దుబాయ్, ఇతర దేశాల్లోని సైబర్ నేరగాళ్ల హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. ఆన్‌లైన్ మోసాల ద్వారా సంపాదించిన డబ్బును దాచిపెట్టడానికి, తరలించడానికి సైబర్ నేరగాళ్లు ఈ మ్యూల్ ఖాతాలను ఉపయోగిస్తుంటారు. ఫిషింగ్, పెట్టుబడి మోసాల ద్వారా కొల్లగొట్టిన డబ్బును అసలు సూత్రధారులెవరో తెలియకుండా చేసేందుకు ఈ ఖాతాలు మాధ్యమంగా పనిచేస్తాయి. ఈ కేసులో మరింత లోతుగా దర్యాప్తు చేసి, ప్రధాన నిందితులను గుర్తించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# భారత వాయుసేన నూతన అధిపతిగా అశుతోష్ దీక్షిత్

భారత వైమానిక దళం (ఐఏఎఫ్) నూతన అధిపతిగా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం మంగళవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన, అక్టోబర్ 31న పదవీ విరమణ చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్థానంలో బాధ్యతలు చేపట్టనున్నారు. దీనితో ఆయన భారత వాయుసేనకు 29వ అధిపతిగా నిలవనున్నారు.
నైపుణ్యం కలిగిన ఫైటర్ పైలట్ అయిన అశుతోష్ దీక్షిత్‌కు 3,500 గంటలకు పైగా యుద్ధ విమానాలను నడిపిన అపార అనుభవం ఉంది. ఆయన 1986 డిసెంబర్ 6న ఐఏఎఫ్ ఫైటర్ విభాగంలో కమిషన్ పొందారు. తన సుదీర్ఘ వృత్తి జీవితంలో మిరాజ్-2000, మిగ్ వేరియంట్లు, జాగ్వార్, కిరణ్, హాక్, తేజస్ వంటి అనేక రకాల యుద్ధ విమానాలను నడిపారు. ఆయన క్వాలిఫైడ్ ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా, ఎక్స్‌పెరిమెంటల్ టెస్ట్ పైలట్‌గా కూడా సేవలందించారు. వైస్ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టడానికి ముందు, ఆయన చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా, సెంట్రల్ ఎయిర్ కమాండ్ చీఫ్‌గా కీలక బాధ్యతలు నిర్వహించారు. ఆపరేషన్ సఫేద్ సాగర్, ఆపరేషన్ రక్షక్ వంటి పలు కీలక సైనిక చర్యల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా పరమ విశిష్ట సేవా పతకం (2026), అతి విశిష్ట సేవా పతకం (2023) వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి.
ప్రస్తుతం భారత వాయుసేన ఆధునికీకరణ, యుద్ధ విమానాల సంఖ్య పెంపు దిశగా అడుగులు వేస్తోంది. ఈ తరుణంలో ఎయిర్ డిఫెన్స్, మానవరహిత యుద్ధ సామర్థ్యాల పెంపుదల, త్రివిధ దళాల మధ్య సమన్వయం వంటి అంశాలు ఆయన ముందున్న ప్రధాన సవాళ్లు. త్రివిధ దళాల్లో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉన్న దీక్షిత్ నియామకం, ఈ లక్ష్యాల సాధనకు ఎంతగానో దోహదపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# 6 నెలల్లో 4,400 ఆరోగ్య మందిరాలు!

ప్రభుత్వం ఆరోగ్య మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ డివిజన్‌లోని జనార్ధనపురంలో నూతన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని మంత్రి, మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగానే రాష్ట్రంలోని 24 జిల్లాల్లో మరో 266 భవనాలను వర్చువల్‌గా ఏకకాలంలో ప్రారంభించారు. వీటి నిర్మాణానికి సుమారు రూ.105 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. 24 జిల్లాల్లోని 87 నియోజకవర్గాల పరిధిలో ఈ భవనాలు అందుబాటులోకి వచ్చాయని మంత్రి చెప్పారు.
రాబోయే 6 నెలల్లో మిగిలిన 4,400 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో ఈ ఏడాది చివరి నాటికి 2,700 కేంద్రాల నూతన భవనాలను సిద్ధం చేసేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. తదుపరి ప్రారంభ కార్యక్రమశీ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరుగుతుందని తెలిపారు. భవన నిర్మాణ పనులు పంచాయతీరాజ్ శాఖ ద్వారా కొనసాగుతున్నాయని చెప్పారు. గ్రామం నుంచి పట్టణానికి వెళ్లి వైద్యం పొందాల్సిన అవసరం లేకుండా వైద్య సేవలనే గ్రామానికి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ లో ఒకేసారి 267 నూతన ఆరోగ్య భవనాలను ప్రారంభించడం అరుదైన ఘట్టంగా నిలిచింది.

నిలిచిన పనులు.. పెరిగిన భారం

గత ప్రభుత్వ నిర్వాకంతో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలతోపాటు కొత్తగా చేపట్టిన నిర్మాణాలు కలిపి మొత్తం 4,400కు పైగా విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను పూర్తి చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందుకోసం వివిధ పథకాల కింద రూ.1,128.02 కోట్లు కేటాయించినట్లు చెప్పారు.
నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో వ్యయం కూడా పెరిగిందని తెలిపారు. గతంలో ఒక్కో ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సుమారు రూ.17.50 లక్షలు ఖర్చు కాగా, ప్రస్తుతం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఒక్కో కేంద్రానికి సుమారు రూ.36 లక్షల వరకు కేటాయిస్తున్నామని వివరించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల పథకం కింద మరో సుమారు 700 కేంద్రాలను ఒక్కో కేంద్రానికి రూ.55 లక్షల చొప్పున అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలతో గ్రామానికే వైద్యం

ప్రతి 5 వేల జనాభాకు ఒకటి చొప్పున ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి కేంద్రంలో 14 రకాల వైద్య పరీక్షలు, 105 రకాల మందులు, 71 రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. బీపీ, మధుమేహం, మాతా శిశు ఆరోగ్యం, కంటి, నోటి ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్యం, అంటువ్యాధులను ముందుగానే గుర్తించేలా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అవసరమైన వారికి ఉన్నత వైద్య సేవలకు పంపించడంతోపాటు, దూర వైద్య సేవల ద్వారా నిపుణుల సలహాలు అందించే విధానాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

'సంజీవని'తో ఆరోగ్య సమాచారం ఒకేచోట

ప్రతి వ్యక్తి ఆరోగ్య వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి, భవిష్యత్తులో అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులోకి తీసుకురావడానికి 'సంజీవని' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి వ్యక్తికి ప్రత్యేక ఆరోగ్య గుర్తింపు సంఖ్యను కేటాయించి, వైద్య పరీక్షలు, మందులు, వైద్యుల సలహాలు, ఆసుపత్రుల్లో పొందిన చికిత్స వివరాలను భద్రపరిచే విధానం తీసుకొస్తున్నామని చెప్పారు.
దాదాపు 2,500 మంది సమన్వయకర్తల ద్వారా సేవలను ప్రజలకు చేరువ చేస్తామని, దూర వైద్యం, వైద్యుల సలహాలు, ఆసుపత్రి అపాయింట్‌మెంట్ వంటి సేవలను కూడా అనుసంధానం చేస్తామని తెలిపారు. జనవరి 1 నుంచి ఈ సేవలను ప్రారంభించే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

930 మొబైల్ ఆరోగ్య కేంద్రాలు

మారుమూల గ్రామాలకు వైద్య సేవలను తీసుకెళ్లేందుకు 930 మొబైల్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఒక్కో వాహనంలో 41 రకాల పరీక్షలు నిర్వహించే సదుపాయంతోపాటు, సుమారు రూ.10 లక్షల విలువైన ఆటో అనలైజర్ పరికరం ఉంటుందని చెప్పారు.
ఈ వాహనాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామాలను సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. సాధారణంగా రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చయ్యే కొన్ని పరీక్షలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

వ్యాధి వచ్చిన తర్వాత కాదు.. ముందే గుర్తింపు

వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే గుర్తించి నివారించడానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను తొలిదశలో గుర్తించి చికిత్స అందిస్తే భవిష్యత్తులో మూత్రపిండాలు, గుండె వంటి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు.

నాణ్యతా ప్రమాణాల్లో పురోగతి

విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాల గుర్తింపు కోసం చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. 2024--25లో 752, 2025--26లో 892 కేంద్రాలు గుర్తింపు పొందాయని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,644 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు ఈ గుర్తింపు లభించిందని వివరించారు.

వైద్య సిబ్బందికి ప్రజల సహకారం అవసరం

గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు అందించడంలో మధ్యస్థాయి ఆరోగ్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రజలు వారి సేవలను గౌరవించాలని, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామీణ ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు.

గుడివాడ నియోజకవర్గంలో 41 కేంద్రాలు

గుడివాడ నియోజకవర్గంలో 41 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, మూడు బ్లాక్ ప్రజారోగ్య యూనిట్లు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వీటి ద్వారా నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని చెప్పారు. గ్రామానికే వైద్యం తీసుకెళ్లి, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆర్థిక రంగం అనుకూలంగా లేనప్పటికీ.. ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా స్త్రీ శక్తి బట్టి పథకాలను అమలు చేస్తున్నారని ప్రశంసించారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా ప్రభుత్వాసుపత్రుల్లో ఓపి సేవలు పెరిగాయని చెప్పారు
ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి వీర పాండ్యన్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, పలుగురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.




## మాజీ మావోయిస్టులను తమ పార్టీలోకి ఆహ్వానించిన కవిత

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో భాగంగా, వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను కవిత పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణంలో కాంక్రీట్ వాడటాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలలతో నిర్మిస్తేనే ఆలయం వందల ఏళ్లపాటు నిలుస్తుందని, చారిత్రక వారసత్వాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. భక్తులు సమర్పించిన గోవులు సరైన మేత, నీరు లేక మరణిస్తున్నాయని, వాటికి కనీసం హిందూ సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు కూడా జరపడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "అడవిని వదిలేసి వచ్చిన మాజీ మావోయిస్టులు ప్రజా జీవితంలోకి రండి.. మా పార్టీ మీకు మంచి ప్లాట్‌ఫామ్" అని కవిత పిలుపునిచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుసంధానంగా సిరిసిల్ల-వేములవాడ ప్రాంతంలో సాగునీటి పనులు చేపట్టాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిశానిర్దేశం కోల్పోయిందని, అందుకే ప్రజలు తమలాంటి కొత్త పార్టీల వైపు చూస్తున్నారని విమర్శించారు. అంతకుముందు, ఆమె శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## హర్మ్యాజ్ జలసంధిలో నౌకపై దాడి..

(మొదటి పేజీ తరువాయి)

. ఈ ఘటనలో 11 మంది భారత నావికులతో సహా మొత్తం 12 మంది సిబ్బంది గాయపడ్డారని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ నౌకలో మొత్తం 19 మంది సిబ్బంది ఉండగా, వారిలో 17 మంది భారతీయులే. దాడి జరిగిన వెంటనే ఒమన్ అధికారుల సహకారంతో గాయపడిన వారిని సమీపంలోని ఖసాబ్ నగరంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. నౌకపై జరిగిన ఈ దాడిని భారత్ తీవ్రంగా ఖండించింది. బాధితులను ఆసుపత్రికి తరలించడంలో సహకరించిన ఒమన్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై దాడులు కొనసాగుతుండటంపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పౌర మౌలిక సదుపాయాలు, వాణిజ్య నౌకలను లక్ష్యంగా చేసుకోవడాన్ని తక్షణమే నిలిపివేయాలని, అంతర్జాతీయ జలమార్గాల్లో నౌకాయానం, వాణిజ్యం సజావుగా సాగేలా చూడాలని పిలుపునిచ్చింది.ం

## తమిళనాడు సీఎం విజయ్‌ను కలిసిన టీడీపీ ఎంపీలు

(మొదటి పేజీ తరువాయి)

కావాల్సిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించింది. ఈ విషయాన్ని టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. లావు శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలోని ఈ బృందంలో ఎంపీలు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కేశినేని శివనాథ్, జి.ఎం.సి. హరీశ్ బాలయోగిలతో పాటు విజయవాడ ఉత్సవ్ కమిటీ ఛైర్మన్ కె. మురళి ఉన్నారు. ఈ భేటీ ఎంతో ఆత్మీయంగా, చిరస్మరణీయంగా జరిగిందని శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. సీఎం విజయ్ చూపిన వినయం, ఆప్యాయత, సౌజన్యం తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని ఆయన ఈ సందర్భంగా ప్రశంసించారు. తెలుగు, తమిళ ప్రజల మధ్య సరిహద్దులకు అతీతమైన సాంస్కృతిక, కళా, సినీ, సంప్రదాయ బంధం ఉందని లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. ఈ స్నేహ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు 'విజయవాడ ఉత్సవ్' ఒక అద్భుతమైన వేదిక అని ఆయన వివరించారు. ఈ వేడుక కోసం విజయ్‌ను విజయవాడకు సాదరంగా ఆహ్వానిస్తున్నామని, ఆయన రాక కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని పేర్కొన్నారు.

## 45 ఎకరాల భూముల గుర్తింపునకు సర్వే నోటిఫికేషన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా విచారణ పురోగతిని కమిటీ సభ్యులు సీఎంకు వివరించారు. ఎర్రవల్లి గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 325లో రికార్డుల ప్రకారం మొత్తం 388 ఎకరాల భూమి ఉన్నట్లు నమోదై ఉందని, అయితే తాజా సర్వేలో 343 ఎకరాల భూమి మాత్రమే ఉన్నట్లు గుర్తించామని అధికారులు తెలిపారు. దీంతో రికార్డుల్లో ఉన్న భూమికి, వాస్తవంగా ఉన్న భూమికి మధ్య 45 ఎకరాల వ్యత్యాసం ఉన్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో 45 ఎకరాల భూమిని గుర్తించేందుకు ఎర్రవల్లి, శివారు వెంకటాపురం గ్రామాల్లో సర్వేకు నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సర్వే నంబర్ 325 సమీపంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, ఆయన కుటుంబ సభ్యులకు భూములు ఉన్నందున వారి భూములకు సంబంధించిన రికార్డులను సమర్పించాలని నోటీసులు జారీ చేస్తామని అధికారులు తెలిపారు. సర్వేలో గుర్తించే భూమిని స్థానికంగా అర్హులైన రైతులకు పంపిణీ చేయాలని సీఎం సూచించారు. తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాల కోసం 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మించాలని ఆదేశించారు. అమరవీరుల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించి, అవసరమైన మౌలిక సదుపాయాలతో కాలనీని అభివృద్ధి చేయాలని సూచించారు. కాలనీ నిర్మాణ బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించి, వచ్చే జూన్ 2లోగా 'తెలంగాణ అమరవీరుల కాలనీ' నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొండపాక మండలం వెలికట్ట గ్రామ పరిధిలో అసైన్డ్ భూములు, మిషన్ భగీరథ భూములు మినహా మిగిలిన భూముల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ (వైఐఐఆర్ఎస్)తో పాటు ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఎల్‌నినో నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల నీటిని జాగ్రత్తగా వినియోగించాలని అధికారులను ఆదేశించారు. మల్లన్నసాగర్ నీటిని అనధికారికంగా వినియోగిస్తున్న వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ం

## రాజధాని పనులపై నిర్మాణ సంస్థలతో సీఎం చంద్రబాబు సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టును పట్టాలెక్కించాలన్నారు. దీని కోసం కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాజధాని పనుల్లో ఎక్కడా అశ్రద్ధ, నిర్లక్ష్యం లేకుండా వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాలని చెప్పారు. ఐకానిక్ భవనాల నిర్మాణాల విషయంలో ఎక్కడా పనులు ఆలస్యం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సచివాలయ టవర్లు, అసెంబ్లీ భవనం ఐకానిక్‌గా ఉండాలన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ తరహాలోనే నిర్మాణ రంగంలోని వారికి ఆధునిక నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ సమీక్షకు పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధుల హాజరయ్యారు. ం

### 100 కోట్ల ప్రయాణాలతో 'స్త్రీ శక్తి' చారిత్రాత్మక ఘనత..

## చంద్రబాబు హర్షం

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్‌లో మహిళల కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'స్త్రీశక్తి' పథకం చారిత్రాత్మక మైలురాయిని చేరుకుంది. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు 100 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు పూర్తి చేసుకున్నారు. ఈ ఘనత పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆదరణ, మాతృమూర్తుల ఆమోదంతోనే ఈ విజయం సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "గత ఏడాది ఆగస్టు 15న ప్రారంభమైన స్త్రీశక్తి పథకం, 100 కోట్లకు పైగా ఉచిత ప్రయాణాలను పూర్తి చేసుకోవడం ఎంతో గర్వకారణం. రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఈ సదుపాయాన్ని వినియోగించుకుంటున్నారంటే ఈ పథకం వారి జీవితాల్లో ఎంతగా భాగమైపోయిందో అర్థమవుతోంది" అని తెలిపారు. చదువుకునే విద్యార్థినులు, ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, రోజువారీ ఉపాధి కోసం ప్రయాణించే వారికి ఉచిత బస్సు ప్రయాణం ఎంతో శక్తినిచ్చిందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చుల భారాన్ని తగ్గించి, తమ అవసరాల కోసం స్వేచ్ఛగా ప్రయాణించే భరోసాను ఈ పథకం అందిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా మహిళలు రూ.3,550 కోట్ల మేర ఆదా చేసుకున్నారని, ఇలా ఆదా అయిన ప్రతి రూపాయి వారి పిల్లల చదువుకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడాలన్నదే తమ ప్రభుత్వ ఆకాంక్ష అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధ్యం చేసినందుకు రాష్ట్రంలోని మహిళలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా, పథకం విజయవంతం కావడంలో అహర్నిశలు కృషి చేసిన ఆర్టీసీ యాజమాన్యానికి, సిబ్బందికి చంద్రబాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. 2024 ఎన్నికల వేళ కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో స్త్రీ శక్తి పథకం ముఖ్యమైనది. ఈ పథకాన్ని 2025 ఆగస్టు 15 నుంచి అమల్లోకి తెచ్చారు.

# వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్లకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలి.-సిఐటియు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల-వైద్య ఆరోగ్యశాఖలో అన్ని క్యాడర్లకు వెంటనే ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు



నంద్యాల డిఎం అండ్ హెచ్ ఓ శారదాబాయి మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న, బాల వెంకట్ ఏపీ హెల్త్ సెక్రటరీల జిల్లా కార్యదర్శి కే పద్మావతి యూనియన్ నాయకురాల్లో వి సుధా శశికళ విజయలక్ష్మి విజయలక్ష్మీబాయి లతో కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు మాట్లాడుతూ హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేయాలని తల్లి బిడ్డలకు అందించే ప్రతి సర్వీసును యూడ్ (యు- విన్. అన్వల్. ఆర్. సి.హెచ్) యూప్ లలో కాకుండా ఒకే యూప్ లు కల్పించాలనీ అర్హులైన హెల్తు సెక్రటరీలకు ఎంపీహెచ్ఏ (ఫ్) లుగా ప్రమోషన్లు కల్పించాలని యాప్ ఎల్ యు సర్వేల పని భారాన్ని వెంటనే తగ్గించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి (ఎఫ్ ఆర్ ఎస్) నుండి మినహాయింపు ఇవ్వాలి సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ ఈనెల 12వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో జిల్లాలో ఉన్నటువంటి హెల్త్ సెక్రటరీలందరూ పాల్గొనాలని అలాగే 29/ 10 2026 తేదీన విజయవాడలో ధర్నా చౌక్ లో జరిగే ధర్నాలో అధిక సంఖ్యలో హెల్త్ సెక్రటరీ అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# దళితుల స్థలాలను ఆక్రమిస్తే సహించేది లేదు

బనగానపల్లె, అక్టోబర్ 6, పల్లెవెలుగు దళితుల స్థలాలను ఆక్రమిస్తే సహించేది లేదని మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి, రాయలసీమ మాల మహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ బి మద్దిలేటి హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని మాల మహానాడు



కార్యాలయంలో వారు మాట్లాడుతూ బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో సర్వేనెంబర్ 57 లో ప్రభుత్వ భూమి 50 సంవత్సరాలుగా మాల కులం కు చెందిన వారి అనుభవంలో ఉండగా అక్కడ ఆ స్థలంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మించుకోవాలని ఉన్నారని తెలిపారు .ఆ స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణాలు ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. స్థలం విషయమై బనగానపల్లె తాసిల్దార్ కు ఫిర్యాదు చేయగా పట్టించుకోలేదని వారు ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ కు, జాయింట్ కలెక్టర్ కు, ఎస్సీ కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. దళితులకు న్యాయం జరగకపోతే జిల్లా వ్యాప్తంగా మాల మహానాడు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు యన్న సత్యం ,పలుకూరు గ్రామానికి చెందిన జి బాల తిమ్మరాజు, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు

# ఫుట్‌పాత్‌లపై దర్జాగా కబ్జా!

☛ దుకాణాల ముందు ఇష్టారాజ్యంగా పార్కింగ్.. పాదచారులకు రోడ్డే దిక్కు

☛ కీసర--ఘట్కేసర్ సర్కిళ్లలో పట్టించుకోని అధికారులు?

☛ ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?







కీసర, పల్లె వెలుగు అక్టోబరు 6: పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు అక్రమ ఆక్రమణలకు నిలయాలుగా మారుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేడ్చల్ జిల్లా కీసర, ఘట్కేసర్ సర్కిళ్ల పరిధిలోని పలు ప్రధాన రహదారుల వెంట కొందరు దుకాణదారులు ఫుట్‌పాత్‌లను తమ వ్యాపార అవసరాలకు వినియోగించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల దుకాణాల ముందు వాహనాల పార్కింగ్‌తో నడిచే దారి పూర్తిగా మూసుకుపోతోందని స్థానికులు చెబుతున్నారు.

### రోడ్డుపైనే పాదచారుల నడక!

ఫుట్‌పాత్‌లు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నేరుగా ప్రధాన రహదారిపైకి వచ్చి నడవాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధులు, మహిళలు, చిన్నారులు, విద్యార్థులు రోడ్డుపై వాహనాల మధ్య నుంచి ప్రయాణించాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ ఏదీ?

రోడ్డు పక్కన ఆక్రమణలు పెరుగుతున్నా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఆక్రమణలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయా? ఉంటే వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్నది అధికారులే స్పష్టం చేయాల్సి ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత మేల్కొనే పరిస్థితి రాకముందే ఫుట్‌పాత్‌లను ఖాళీ చేయించి, పాదచారులకు నడక మార్గాన్ని పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఫుట్‌పాత్‌లు ప్రజల కోసం.. వ్యాపారాల కోసం కాదని అధికారులు స్పష్టం చేసి, కీసర--ఘట్కేసర్ సర్కిళ్ల పరిధిలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బొగ్గు లైన్లో నివసించే ప్రతి ఒక్కరికి రెండు

## సెంట్ల ఇండ్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని మంత్రి కి సిపిఎం వినతి.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని బొగ్గు లైన్లో నివసించే పేద ప్రజలందరికీ కూటమి ప్రభుత్వం హామీ ప్రకారం ప్రతి ఒక్కరికి రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం నంద్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో న్యాయశాఖ ఒ మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ కి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ, కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, వీరితో పాటు బొగ్గులైన్ ప్రాంతవాసులు వీరన్న, సాయి తో పాటు మహిళలు పాల్గొనడం జరిగింది.

అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణాన్ని అభివృద్ధి చేయాలని ఇక్కడున్నటువంటి బొగ్గు లైన్ ప్రాంత ప్రజలంతా సహకరించాలి అని చెప్పి అర్బటంగా పనులు మొదలుపెట్టడం జరిగింది.అయితే అక్కడున్న ప్రజలంతా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలంతా ఆందోళన చేపట్టగా రెండు సెంట్లు స్థలము ఇస్తామని, ఇల్లు నిర్మించేందుకు హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా నిధులను ఇస్తామని అదేవిధంగా విద్యుత్తు, నీరు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించినప్పుడు మీ ఇంటిని ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తామని,అప్పటిదాకా మీ ఇళ్లను పడగొట్టబోమని మంత్రి ఎన్ఎండి.ఫరూక్ గారు, జిల్లా కలెక్టర్ చెప్పడం జరిగింది. వీరితో పాటుగా మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, హౌసింగ్ డి.ఈ, ఎలక్ట్రికల్ అధికారులంతా ఒక కమిటీగా పి జి ఆర్ ఎస్ సెంటనరీ హాల్ లో కూర్చుని బొగ్గులైన్ లో నివసించే ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి రెండు సెంట్ల స్థలం ఇచ్చి, ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా రోడ్డు కాలువలు వీధిలైట్లు నీరు కరెంటు లాంటి సమస్యలను పరిష్కారం చేస్తామని హామీని ఇవ్వడం జరిగింది అదేవిధంగా మాకు టిట్కో గృహాలు వద్దు అని ఆరోజు ప్రజలంతా చెప్పగా మీకందరికీ టిడ్కో గృహాలను ఇవ్వబోము ఇంటి స్థలాలే ఇస్తాము. గతంలో ఒక సెంటు ఇచ్చినవారికి వాటిని కొట్టి వేసి రెండు సెంట్లు స్థలం ఇచ్చేందుకు కృషి చేస్తామని తెలియజేయడంతో ప్రజలంతా ఆందోళనను విరమించుకోవడం జరిగింది. కావున ఇప్పుడు గతంలో ఇచ్చిన హామీ ప్రకారము బొగ్గు లైన్లో నివసించే ప్రజలందరికీ నెరవేర్చాలని సిపిఎం పార్టీగా కోరారు.

# కూటమి ప్రభుత్వం లక్ష్యం పేదల సొంతింటి కల సాకారం.

● రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్. ● నంద్యాలలో ఘనంగా 233 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాల పంపిణీ. ● అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి ఫరూక్.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . నంద్యాల మార్కెట్ యార్డులో పేదలకు ఉచిత ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా అర్బన్ పరిధిలో 173 మందికి, రూరల్ పరిధిలో 60 మందికి కలిపి మొత్తం 233 మంది అర్హులైన లబ్ధిదారులకు మంత్రి ఫరూక్ చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు . కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమేనని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది ఎంతో కీలకమని, ఆ కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన పేదలకు ఎటువంటి పక్షపాతం లేకుండా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటి స్థలాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నంద్యాల అర్బన్ పరిధిలో 173 మందికి, రూరల్ పరిధిలో 60 మందికి కలిపి మొత్తం 233 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇంటి పట్టాలను అందజేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, సబ్ కలెక్టర్ మనీషా, ట్రైన్ సబ్ కలెక్టర్ ప్రియాంక , టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, ఎమ్మార్వోలు శ్రీవాణి , శ్రీనివాసులు, ఎంపీడీవో సుగుణ శ్రీ , మాజీ కౌన్సిలర్ మిద్దె ఉసేని , మండల కన్వీనర్ విశ్వనాథ్ రెడ్డి , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్ , అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# 21 వ రోజుకు చేరిన వీఆర్ఏల నిరవధిక సమ్మె



బనగానపల్లె, అక్టోబర్ 6,పల్లెవెలుగు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వీఆర్ఏలు చేపట్టిన నిరవధిక ధర్నా 21వ రోజుకు చేరుకుంది. మంగళవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా వీఆర్ఏలు చేస్తున్న వీరే నిరాహార దీక్షలు 21వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షులు గౌస్ పీరా మాట్లాడుతూ వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేయాలని,నామినీ వీఆర్ఏలందరికీ ఒకేసారి ఉద్యోగాలు కల్పించాలన్నారు.అర్హులైన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని,మరణించిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు వయోపరిమితి లేకుండా ఉద్యోగాలు కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం నాయకులు సత్య నారాయణ, లక్ష్మీ నారాయణ, చిన్న మద్దిలేటి, మద్దయ్య, వెంకట రవి, బాల నాయుడు, వీఆర్ఏలు పాల్గొన్నారు

# పదవ తరగతి ధ్రువపత్రం కనబడుటలేదు

దొర్నిపాడు అక్టోబర్ 6 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోనిగోవిం దీన్నే,గ్రామానికి చెందిన కొత్త తురక నైతుల్లాఅనే విద్యార్థికి చెందిన పదవ తరగతి మార్కుల జాబితా ధ్రువ పత్రము దొర్నిపాడు నుండి స్వగ్రామానికి బైక్ పైవెళ్తుండగా బైక్ నుండి పడిపోయి కనపడలేదని విద్యార్థి పత్రికలకు పోలీసు వారికి సమాచారం తెలియజేసినట్లు విద్యార్థి తెలిపారు, ఎవరికైనా కనబడి దొరికి ఉంటే నా ధ్రువపత్రంనాకుఅందజేయాలనివేడుకుంటున్నాడు

# మహానందిలో వరుణ యాగం

మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో వరుణ యాగం





మంగళవారం ఘనంగా నిర్వహించారు. వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురువాలని, పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు కష్టాలు తొలగాలని కోరుతూ చేపట్టిన యాగంలో చైర్మన్ నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి దంపతులు , ఈవో శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. వేద పండితులు రవిశంకర అవధాని, హనుమంతరాయశర్మలు గణపతి పూజ పుణ్యాహవాచనం, వాస్తు వరుణ , మూల వరులైన శ్రీ కామేశ్వరి దేవి సమేత మహానందీశ్వర స్వామి అమ్మ వార్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, వరుణానువాక హోమాలు వేదమంత్రాలతో నిర్వహించారు. చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, రైతులు,ప్రజలు సుభిక్షంగా ఉండాలని సంకల్పంతో మూడు రోజుల పాటు వరుణ యాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వర్షాభావం తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని రైతాంగం సంతోషంగా ఉండాలని, పాడిపంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు.

# ఏపీలో రూ.6,700 కోట్ల భారీ పెట్టుబడికి 'శ్రీ సిమెంట్స్' ముందడుగు

**☛కడప, పల్నాడు, అనకాపల్లి జిల్లాల్లో ప్లాంట్ల ఏర్పాటుకు సన్నాహాలు**

**☛మంత్రి టీజీ భరత్‌తో కంపెనీ ప్రతినిధుల కీలక భేటీ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఊతమిస్తూ ప్రముఖ సిమెంట్ తయారీ సంస్థ 'శ్రీ సిమెంట్స్ లిమిటెడ్' భారీ పెట్టుబడులతో ముందుకొచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు రూ.6,700 కోట్ల పెట్టుబడితో తమ తయారీ యూనిట్లను విస్తరించేందుకు సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ మేరకు విశాఖపట్నంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్‌తో సంస్థ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం సమావేశమై విస్తరణ ప్రణాళికలపై సమగ్రంగా చర్చించింది.

మూడు జిల్లాల్లో విస్తరణ ప్రణాళికలు

రాష్ట్రంలో అనుకూల వాతావరణం, మౌలిక వనరులను దృష్టిలో ఉంచుకుని కడప, పల్నాడు, అనకాపల్లి జిల్లాల్లో యూనిట్లను నెలకొల్పేందుకు సంస్థ ప్రాధాన్యమిస్తోంది. ఈ ప్రాజెక్టులు పట్టాలెక్కితే దాదాపు 3,000 మంది స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి టీజీ భరత్ వెల్లడించారు.

పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీ: మంత్రి టీజీ భరత్



అనుమతులను ప్రభుత్వం వేగవంతంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్రంలో పారిశ్రామిక అనుకూల విధానాలు అమలవుతుండటంతో పలు బహుళజాతి, దేశీయ దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు క్యూ కడుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు, అందిస్తోందన్నారు. శ్రీ సిమెంట్స్ రాకతో రాయలసీమ, కోస్తాంధ్ర ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు మరింత పుంజుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో శ్రీ సిమెంట్స్ వైస్ చైర్మన్ ప్రశాంత్ బాబు, కార్పొరేట్ అఫైర్స్ ప్రెసిడెంట్ గౌరవ్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశావర్కర్స్ కు కనీస వేతనం ఇవ్వాలి

బనగానపల్లె, అక్టోబర్ 6, పల్లెవెలుగు ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ నాయకురాలు బీసీ ఇందిరా రెడ్డి కి



ఆశా వర్కర్లు వినతి పత్రం ఇచ్చారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంత్రి బిసి సతీమణి టిడిపి నియోజకవర్గ నాయకురాలు బిసి ఇందిరా రెడ్డికి ఆశా వర్కర్లు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఏం సుధాకర్, జెవి సుబ్బయ్యలు మాట్లాడుతూ ఆశా వర్కర్ల కు పనిభారం ఎక్కువైందని, దానికి తగిన వేతనాలు పెంచాలన్నారు. పర్మినెంట్ చేయాలని, అన్ని రకాల సెలవులు ఇవ్వాలన్నారు. జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల పోస్టులు భర్తీ చేయాలని, ఏఎన్ఎం ,జిఎన్ఎమ్ శిక్షణ పొందిన వారికి స్టాఫ్ నర్సులుగా తీసుకొని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రవణమ్మ, సరస్వతి, విజయలక్ష్మి ,మేరీ, విజయ,అరుణ ,లత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# అభివృద్ధికి కూటమి సర్కార్ జోరు.. నెట్టేకల్‌కు సీసీ రోడ్ల హోరు!

**● రూ.8 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ. ● గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం: టీడీపీ నాయకులు.**

ఆదోని (పల్లె వెలుగు)గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని నెట్టేకల్ గ్రామ టీడీపీ నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మెరుగుపరిచే దిశగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఆదోని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు సూచనలతో నెట్టేకల్ గ్రామంలో రూ.8 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు.

గ్రామంలోని రహదారుల అభివృద్ధితో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని నాయకులు తెలిపారు. వర్షాకాలంలో రహదారుల పరిస్థితి, ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో



ఉంచుకుని సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

"గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు"

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని టీడీపీ నాయకులు తెలిపారు. నెట్టేకల్ గ్రామానికి మరిన్ని అభివృద్ధి పనులు తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెట్టేకల్ టీడీపీ సీనియర్ నాయకుడు వీరన్న, టీడీపీ ఇన్‌చార్జి నాగరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ వీరారెడ్డి, శ్రీనివాసులు, వాల్మీకి దేవేంద్ర, జీవరత్నం, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కంజర్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



పఠాన్ చెరు, అక్టోబర్ 06 పఠాన్ చెరు ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే రేషన్ కార్డులు, చిన్న కంజర్లలో ఇంద్రేశం మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్, 18వ వార్డు భూపాల్ గౌడ్, ఆధ్వర్యంలో చిన్న కంచర్లలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం మీడియా సమావేశం లో కౌన్సిలర్ మల్లేపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పాలనలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు. మన గ్రామంలో గత ప్రభుత్వంలో అర్హత ఉన్న కార్డు రాలేని పరిస్థితి, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో గ్రామంలో పాత రేషన్ కార్డులతో పాటు,కొత్తగా 63 మందికి లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో దిల్ ఆర్ కృష్ణ, రామచంద్రారెడ్డి, నాగభూషణం, డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శనగ రైతులకు సర్కార్ భరోసా.. 25 శాతం సబ్సిడీతో విత్తనాల పంపిణీ!

**● పెద్ద హరివాణం గ్రామంలో శనగ విత్తనాల పంపిణీ. ● రైతులు సబ్సిడీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ● ఏపీ స్టేట్ కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు): రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప పేర్కొన్నారు. ఇందులో భాగంగా రైతులకు శనగ విత్తనాలను 25 శాతం సబ్సిడీతో అందిస్తున్నట్లు తెలిపారు. ఆదోని మండలంలోని మేజర్ పంచాయతీ పెద్ద హరివాణం గ్రామంలో రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాన్వి దేవేంద్రప్ప మాట్లాడుతూ.. 2026--27 వ్యవసాయ సంవత్సరంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే పరిస్థితుల్లో రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.

చలికాలంలో సాగు చేసే శనగ పంటకు అవసరమైన విత్తనాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందని, శనగ సాగు చేసే ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సబ్సిడీ విత్తనాలతో రైతులకు సాగు



ఖర్చు కొంతమేర తగ్గుతుందని తెలిపారు.

ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యం

రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచేలా చర్యలు చేపడుతున్నారని దేవేంద్రప్ప తెలిపారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.

రానున్న రెండేళ్లలో ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పంటల రక్షణకు అవసరమైన మందులు తదితరాలను సబ్సిడీపై అందించడంతో పాటు వ్యవసాయ పరికరాలను కూడా అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలు, ఇతర వ్యవసాయ సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని దేవేంద్రప్ప కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు చైర్మన్ ఆదిశేష రెడ్డి, కొటేకల్ నాగప్ప, సిద్ధ, సయ్యద్, ఎన్. నాగరాజు తదితరులతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# వైసీపీ నేత కొండా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని వైఎస్సార్సీపీ





కార్యాలయంలో గాజులపల్లె వైసీపీ నేత, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం వైసీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా కొండా మధుసూదన్ రెడ్డిని శాలువా,



పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకంక్షలు తెలియచేశారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బి. పి. గురువయ్య బాధ్యతలు స్వీకరణ

బనగానపల్లె, అక్టోబర్ 6,పల్లెవెలుగు బనగాన పల్లె డిప్యూటి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గా బి.పి. గురవయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అయన మాట్లాడుతూ అటవీ సంపదను కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడం వన్యప్రాణులను సంరక్షించడం లో తన వంతు కృషిచేస్తానని తెలిపారు. అడవుల సంరక్షణతో పాటు అక్రమంగా చెట్ల నరికివేత,అక్రమ మైనింగ్, అటవీ సంపదకు నష్టం కలిగించే చర్యలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అటవీ సంపద పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, అటవీ



ప్రాంతాల్లో ఏదైనా అక్రమ కార్యకలాపాలు, చెట్ల నరికివేత లేదా ఇతర అనుమానాస్పద ఘటనలు గుర్తించిన ట్లయితే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు అందించే సమాచారాన్ని పరిగణనలోకి తీసుకుని అటవీ సంపద పరిరక్ష ణకు అవసరమైన చర్యలు చేపడతామని బి.పి. గురవయ్య డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తెలిపారు. గతంలో ఎన్.ఎస్. టి.ఆర్ లోని ఆత్మకూరు (వన్యప్రాణి) డివిజన్ నందు పలు రేంజ్ లలో మరియు అన్నమయ్య డివిజన్ నందు రైల్వేకోడూరు రేంజ్ లో విధులు నిర్వహించారు.

# వీఆర్ఏల దీక్షకు సంఘీభావం తెలిపిన వీఆర్వోలు



దొర్నిపాడుఅక్టోబర్ 6 పల్లె వెలుగు న్యూస్ మండల కేంద్రమైన దొర్నిపాడు తాసిల్దార్ కార్యాలయం నందు విధులు నిర్వహిస్తున్న వీఆర్ఏలు చేపట్టిన దీక్షలకు సంఘీభావంగ దొర్నిపాడు మండలవిఆర్వోలుసాంబశివుడు నారాయణస్వామి తదితరులు సంఘీభావం తెలిపి ప్రభుత్వం వీఆర్ఏలకోరికలను వెంటనే తీర్చాలని వారు కోరారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతపదిరోజులుగవీఆర్ఏలు వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వంవెంటనేనెరవేర్చాలనిచేస్తున్న ధర్నాలు దీక్షలకు మద్దతుగా మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీ చౌడేశ్వరి దేవస్థానం లో వరుణ యాగం





బనగానపల్లె , అక్టోబర్ 6, పల్లెవెలుగు మండలంలోని నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో వర్షాలు కురవాలని వరుణయాగం నిర్వహించారు మంగళవారం చౌడేశ్వరి దేవస్థానంలో రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు వర్షాలు కురవాలని వరుణ యాగ,వరుణ జపాన్ని నిర్వహించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి , ఆలయ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి , ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి సూచన మేరకు ఉదయము 7 గంటల నుండి వరుణ యాగ, వరుణ జపాలు జరిపారు. గ్రామంలోని ప్రజలు ప్రజలు ఇండ్ల నుంచి ఒక బిందె నీటిని తీసుకొని దేవస్థానం వద్దకు చేరుకొని నీటిని అమ్మవారికి జలాభిషేకం చేశారు.

# కస్పా పాఠశాలకు ఫ్యాన్ వితరణ



బనగానపల్లె , అక్టోబర్ 6, పల్లెవెలుగు పట్టణంలోని కస్పా పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జక్కుల విజయ పాఠశాలకు 2 వేల రూపాయల విలువచేసే ఫ్యానును విరాళంగా మంగళవారం ఇచ్చారు. పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఎస్. అబ్దుల్ కలీం కు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కే .సత్య ప్రకాశం, ఉపాధ్యాయులు దర్గా, ముంతాజ్ బేగం, నీలి మహేశ్వరమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాకరాజు వేముల గ్రామంలో 8 9నగార్మిపండుగ వేడుకలు



దొర్నిపాడు అక్టోబర్ 6 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని చాకరాజు వేముల గ్రామంలో ఈనెల 8 ,9 తేదీలలో కులమతాలకు అతీతంగా ముస్లిం సోదరులు గ్యార్మి పండుగ వేడుకలను గ్రామ పెద్దలు ,ప్రజల, సహకారంతో నిర్వహిస్తున్నట్లు ముస్లిం సోదరులు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాలు పడక పంటలు పండక ప్రకృతి వైఫల్యంతో ప్రజలు నిరాశను ,స్పృహలతో ఉన్నందున వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు, ఈ వేడుకల్లో ప్రజలందరూ భారీ సంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు ,ఈ వేడుకలకు వచ్చే భక్తులకుఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు

# సుభిక్ష వర్షాల కోసం వరుణ యాగం..



పాణ్యం అక్టోబర్ 6 పల్లె వెలుగు : సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ పాణ్యం మండలం కొత్తూరు గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో వరుణ యాగం నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన యాగంలో టీడీపీ యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి జలవనరులు నిండాలని, పాడిపంటలు కళకళలాడాలని ప్రార్థించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ స్వామి, సుబ్బయ్య స్వామి,ఈఓ రామకృష్ణ,ఆలయ సిబ్బంది,టీడీపీ మండల కన్వీనర్ జయరామిరెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# ఆదోని మెడికల్ కాలేజీని ప్రభుత్వమే పూర్తి చేయాలి!

**● నిలిచిపోయిన నిర్మాణ పనులకు నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలి. ● పీపీపీ పేరుతో ప్రైవేటుకు అప్పగిస్తే ఊరుకునేది లేదు: జేవీవీ.**

ఆదోని (పల్లె వెలుగు): నిర్మాణంలో నిలిచిపోయిన ఆదోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనులను ప్రభుత్వం తక్షణమే పూర్తి చేసి, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జేవీవీ రాష్ట్ర, జిల్లా నాయకులు మెడికల్ కాలేజీని సందర్శించి నిలిచిపోయిన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం శెట్టి మాట్లాడుతూ.. రాష్ట్రంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల పరిస్థితిని పరిశీలించి, వాటిపై ప్రభుత్వానికి నివేదిక అందించేందుకు తమ సందర్శనలు కొనసాగుతున్నాయని తెలిపారు.

ఆదోని ప్రాంతంలో ప్రజలకు అవసరమైన స్థాయిలో వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో చిన్నపాటి వైద్య అవసరాలకు కూడా కర్నూలు, బళ్లారి వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితి ముఖ్యంగా పేదలు,




బడుగు, బలహీన వర్గాల ప్రజలకు తీవ్ర భారంగా మారిందని పేర్కొన్నారు.

60 శాతం పూర్తయి.. ఎందుకు నిలిచిపోయింది?

జేవీవీ జిల్లా అధ్యక్షుడు సుధీర్‌రాజు మాట్లాడుతూ.. ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణం దాదాపు 60 శాతం పూర్తయినప్పటికీ పనులు నిలిచిపోవడం బాధాకరమన్నారు. మిగిలిన నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం వెంటనే కేటాయించి, కాలేజీని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని జన విజ్ఞాన వేదిక తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ నిధులతోనే కాలేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ మెడికల్ కాలేజీ అందుబాటులోకి వస్తే ఆదోని ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడంతో పాటు పేద విద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి వస్తుందని తెలిపారు. కాలేజీ నిర్మాణాన్ని మరింత ఆలస్యం చేయకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జేవీవీ నాయకులు కోరారు.

ఈ కార్యక్రమంలో శంకరయ్య, ఎల్లప్ప, కృష్ణమూర్తి, చాంద్‌బాషా, రాఘవేంద్ర, బసప్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్షరమే ఆయుధంగా.. సమాజమే లక్ష్యంగా!

**150కు పైగా రచనలు.. 76కు పైగా ముద్రిత పుస్తకాలు.**
**సాహితీ సేవకు ఘన సన్మానం.. 'ప్రజా కవి', 'సరస్వతీపుత్ర', 'కవితా విశారధుడు' బిరుదులు.**

ఆదోని (పల్లె వెలుగు): అక్షరాన్ని ఆయుధంగా చేసుకుని సామాజిక చైతన్యమే లక్ష్యంగా సాహితీ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న కర్నూలు జిల్లా మొలగవల్లి కొట్టాల గ్రామానికి చెందిన సవప్పగారి ఈరన్నకు ఘన సన్మానం, మహా బిరుదుల ప్రదానం జరిగింది. వివిధ సాహితీ ప్రక్రియల్లో విశేషంగా రచనలు చేస్తూ సామాజిక న్యాయం, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆయన చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు.

ఇప్పటివరకు సవప్పగారి ఈరన్న 150కు పైగా పుస్తకాలు రచించగా, వాటిలో 76కు పైగా పుస్తకాలు ముద్రితమయ్యాయి. మరో 50కుపైగా రచనలు అముద్రితంగా ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రాంతం నుంచి సాహితీ రంగంలోకి అడుగుపెట్టి ఇంత విస్తృత స్థాయిలో రచనా ప్రస్థానాన్ని కొనసాగించడం విశేషమని పేర్కొన్నారు.

ఆదోనిలోని శ్రీ లలిత కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు డాక్టర్ నల్లా రెడ్డి సవప్పగారి ఈరన్న సాహితీ సేవలను అభినందిస్తూ "ప్రజా కవి", "సరస్వతీపుత్ర", "కవితా విశారధుడు" వంటి బిరుదులతో ఘనంగా సత్కరించారు.

సాహిత్యంతో సామాజిక చైతన్యం



ఈ సందర్భంగా డాక్టర్ నల్లా రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ నేపథ్యం నుంచి సాహితీ రంగంలోకి వచ్చి ఇంత విస్తృతంగా రచనలు చేయడం అభినందనీయమన్నారు. తన రచనల ద్వారా నైతిక విలువలు, సామాజిక బాధ్యత, చైతన్యాన్ని పెంపొందించేందుకు ఈరన్న చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు.

సాహితీ రంగానికి ఆయన అందిస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మశ్రీ వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారంతో సత్కరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

జాషువా జయంతి సందర్భంగా కూడా ఘన సత్కారం

ఇటీవల గుర్రం జాషువా జయంతి సందర్భంగా కూడా సవప్పగారి ఈరన్న సాహితీ సేవలను గుర్తించి ఓబులయ్య, అజీజ్‌తో పాటు మహిళా కవులు, రచయితలు ఘనంగా సత్కరించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

సాహిత్యం ద్వారా సమాజంలోని సమస్యలను ప్రతిబింబిస్తూ, ప్రజల్లో ఆలోచన రేకెత్తించేలా రచనలు చేస్తున్న ఈరన్న సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఆదోని పట్టణ అధ్యక్షుడు భాస్కర్, శ్రీ లలిత కళా సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు, రిటైర్డ్ తహసీల్దార్ షేక్ షావలి, సూర్య సంచలనం ఎడిటర్ సద్దాం హుస్సేన్, హనుమాన్ సింగ్, ఉలిగప్ప తదితరులు పాల్గొని సవప్పగారి ఈరన్న సాహితీ సేవలను కొనియాడారు.

# ఉద్యోగుల క్రమశిక్షణా కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**● పెండింగ్ కేసులకు 15 రోజుల్లోగా తార్కిక ముగింపు ఇవ్వాలి. ● క్రమశిక్షణా కేసులపై ప్రతి నెలా మొదటి వారంలో సమీక్ష నిర్వహించాలి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఉద్యోగులపై పెండింగ్‌లో ఉన్న క్రమశిక్షణా కేసులను నిర్దేశిత గడువులోగా విచారించి, ప్రతి కేసుకు తార్కిక ముగింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణా కేసుల్లో అనవసర జాప్యం లేకుండా విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ కేసులను 15 రోజుల్లోగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉద్యోగుల క్రమశిక్షణా కేసులపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులు, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ డి. సుభాకర్ రావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.91, 77, 177 ఆదేశాల మేరకు ఉద్యోగుల క్రమశిక్షణా కేసులపై ప్రతి నెల మొదటి వారంలో సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేసులను పెండింగ్‌లో ఉంచకుండా, ప్రతి దశలో నిర్దేశిత ప్రక్రియను పూర్తి చేసి తుది నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రమశిక్షణా కేసుల్లో పెండెన్సీకి ప్రధానంగా ఐదు దశలు కారణమవుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. అభియోగాలు నమోదు






చేసినప్పటికీ ఉద్యోగి నుంచి వివరణ రాకపోవడం, వివరణ స్వీకరించినా విచారణాధికారిని నియమించకపోవడం, విచారణాధికారిని నియమించినప్పటికీ విచారణ నివేదిక సమర్పించకపోవడం, విచారణ నివేదిక సమర్పించినా క్రమశిక్షణాధికారి తదుపరి చర్యలు చేపట్టకపోవడం, తుది నిర్ణయం తీసుకోకుండా కేసు పెండింగ్‌లో ఉండటం వంటి కారణాలతో కేసులు జాప్యానికి గురవుతున్నాయని కలెక్టర్ తెలిపారు. అందువల్ల ప్రతి కేసు ఏ దశలో పెండింగ్‌లో ఉందో గుర్తించి, సంబంధిత అధికారి బాధ్యత తీసుకుని తదుపరి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే అభియోగాలు నమోదు చేసి, విచారణాధికారి నివేదిక సమర్పించిన కేసుల్లో తగిన తుది నిర్ణయం తీసుకుని కేసులకు లాజికల్ కంక్లూజన్ ఇవ్వాలని ఆదేశించారు. అవినీతి సంబంధిత కేసులను ఏడాదిలోపు విచారించి తగిన చర్యలు తీసుకోవాలని, శాఖాపరమైన చర్యలకు గురైన ఉద్యోగుల కేసుల్లో ఆరు నెలల్లోగా విచారణ ప్రక్రియను పూర్తి చేసి, నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రెసిడెన్షియల్ ఆర్డర్ అమలుకు సంబంధించిన గడువు నేపథ్యంలో సంబంధిత కేసులు మరింత ఆలస్యమయ్యే అవకాశం లేకుండా సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలోని క్రమశిక్షణా కేసుల వివరాలను, ఆయా కేసులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయో, ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్‌కు వివరించారు. పెండింగ్ కేసులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

# స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి:- సిఐటియు.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. కేంద్ర యూనియన్ జిల్లా కార్యదర్శి జి



ప్రభుత్వ స్కీములలో పనిచేసే అంగన్వాడి,ఆశ, మధ్యాహ్నం భోజనం చేసే కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలను కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యే, ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపులో భాగంగా నంద్యాల పట్టణంలోని న్యాయ శాఖా మరియు మైనార్టీ శాఖ రాష్ట్ర మంత్రివర్యులు ఎన్.ఎం.డి. ఫరూక్ కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ( సిఐటియు )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సుబ్బా రావమ్మ, పాల్గొనగా కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.షేబారాణి, ఎం నిర్మలమ్మ, ఆశ వర్కర్స్ రమణకుమారి,జిల్లా నాయకురాళ్ళు శివమ్మ, చెన్నమ్మ, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి యేసురత్నం, జిల్లా ఉపాధ్యక్షులు కే మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, పి వెంకట లింగం వీరితోపాటు నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సుబ్బారావమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ లకు కనీస వేతనాలు 26,000 రూ/- ఇవ్వాలని,రూరల్ లో ఉన్న అంగన్వాడీ వర్కర్లకు, వారి కుటుంబసభ్యులకు కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలి.హెల్పర్ల ప్రమోషన్స్ గైడ్లెన్స్ ఇచ్చిన జీవో 5 ను సవరించాలి. పెండింగ్ లో ఉన్న మినీ సెంటర్ మెయిన్ సెంటర్ గా మార్పు చేయాలి. 1972 పేమెంట్ ఆఫ్ గ్రాట్యూటి చట్టం ప్రకారం సర్వీసులో ఉండి మధ్యలో మానుకున్న లేక చనిపోయిన వారికి కూడా గ్రాట్యూటీ అమలు చేయాలి. నవచేతన యాప్, ఐవిఆర్ కాల్స్ను రద్దుచేయాలి. పెండింగ్లో ఉన్న టిఎ బిల్లులు ఇవ్వాలని, అదేవిధంగా ఆశా వర్కర్స్ డిమాండ్స్ కనీస వేతనాలు చెల్లించాలి. ఆశా వర్కర్ను పర్మినెంట్ చేయాలి.కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలి. సమాన వనికి సమాన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలి.అన్ని రకాల నెలవులు ఇవ్వాలి. (వారాంతపు సెలవు, నేషనల్ హాలిడేస్, పండుగనెలవులు, క్యాజువల్ లీవ్స్, మెడికల్ లీవ్స్,దహన సంస్కారాల ఖర్చులు ఇవ్వాలి.నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి.ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్స్ సంఖ్యను పెంచాలి. విహెచ్ఐసి కి వెళ్ళిన ప్రతి సందర్భంలో టిఎ, డిఎ లు ఇవ్వాలి.ఎఎన్ఎం, జిఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు పర్మినెంట్ పోస్టుల భర్తీ సందర్భంగా ప్రాధాన్యత కల్పించాలి.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి.నాణ్యమైన మొబైల్స్, యూనిఫామ్ ఇవ్వాలి.గ్రాట్యూటికి సీలింగ్ ఎత్తివేయాలని ఈ డిమాండ్ల సాధన కోసం మంత్రివర్గంలో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి ని కోరడం జరిగింది.

---

# విద్యా రంగంలో జిల్లాను ముందంజలో నిలపాలి.

**మనబడి,నాడు నేడు, పాఠశాలల నిర్మాణశీ, మౌలిక వసతుల నిర్మాణ పనులను నాణ్యత తో పూర్తి చేయాలి.**
**జిల్లాలో పదవ తరగతి ఫలితాల మెరుగుదలకు మిషన్ మార్చి -2027 పక్కగా అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పాఠశాల విద్యాశాఖ పనితీరు, విద్యా కార్యక్రమాల అమలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, పదో తరగతి ఫలితాల మెరుగుదల, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ( సి డబ్ల్యూ ఎస్ ఎన్) ఎన్రోల్మెంట్, స్కిల్ డెవలప్మెంట్ తదితర అంశాలపై పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్యామలరావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిశీచిగా

జిల్లా నుంచి హాజరైన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం జిల్లాలో విద్యా రంగానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, పాఠశాలల మౌలిక వసతుల కల్పన, నిధుల వ్యయం, విద్యార్థుల ప్రవేశాలు, బడి బయట పిల్లలు, విద్యార్థుల హాజరు, డ్రాపౌట్లపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్షిస్తూ.. మనబడి, నాడు నేడు, పాఠశాలల నిర్మాణ, మౌలిక వసతుల పనులతో పాటు ఆడిటోరియం నిర్మాణాలను కూడా అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన నిధులను నిబంధనల ప్రకారం సకాలంలో ఖర్చు చేసి, పనుల



పురోగతికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. నిధుల వినియోగం సక్రమంగా జరిగితేనే కేంద్ర ప్రభుత్వం నుంచి తదుపరి విడత నిధులు సకాలంలో విడుదలయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. పనుల వాస్తవ పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, మౌలిక వసతుల స్థితిగతులను ప్రత్యక్షంగా పరిశీలించి, సమస్యలను అక్కడికక్కడే గుర్తించి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో పదవ తరగతి ఫలితాల మెరుగుదలకు మిషన్ మార్చి - 2027 పక్కగా అమలు అమలు అయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల గైర్హాజరు మరియు డ్రాపౌట్లకు గల కారణాలను గుర్తించి వాటిని నివారించేందుకు క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని తెలిపారు. బడి బయట పిల్లలు పాఠశాలలో చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు.

విద్యాశాఖకు సంబంధించిన ప్రాధాన్యతా కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసేందుకు వివిధ విభాగాల మధ్య సమన్వయం మరింత బలోపేతం కావాలన్నారు. విద్యాశాఖకు సంబంధించిన అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. లక్ష్యానికి అనుగుణంగా స్కిల్ హబ్ లో శిక్షణ కార్యక్రమాలు నిరంతరం జరుగుతూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, వయోజన విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, సమగ్ర శిక్ష అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సోమ శివారెడ్డి, ఆర్ ఏ ఓ శంకర్ నాయక్, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శశికళ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై ఎస్డీపీఐ ఆగ్రహం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 6: వెలుగోడు మండల పరిధిలోని ప్రజలకు అందుతున్న తాగునీటి సమస్యలపై సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎస్డిపిఐ నాయకుల బృందం స్థానిక పంప్హౌస్ను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ పరిశీలనలో పంప్హౌస్ వద్ద కంపోజ్లో పాచి పేరుకుపోవడం, నీటి లీకేజీలు కావడం, ఎలాంటి పరిశుభ్రత పాటించకపోవడం వంటి లోపాలు వెలుగుచూశాయి. పంప్హౌస్ చుట్టూ రక్షణ కంచె (ఫెన్సింగ్) లేకపోవడంతో, ఆ ప్రాంతంలో మద్యం సేవించే పోకిరీల సంచారం ఎక్కువైందని స్థానికులు నాయకుల దృష్టికి తీసుకెళ్లారు.

?అనారోగ్యాల పాలవుతున్న స్థానికులు

గత రెండు వారాలుగా కలుషిత నీటి సరఫరా కారణంగా గ్రామంలో అనేకమంది అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గత 10 ఏళ్లుగా పంప్హౌస్లో సరైన ఫిల్టరేషన్ (నీటి శుద్ధి) ప్రక్రియ జరగకపోవడం ప్రజ ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఎస్డిపిఐ నాయకులు మండిపడ్డారు.

?ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దు శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు అరిఫ్ హుస్సేన్

ఈ సందర్భంగా శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు అరిఫ్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన, స్వచ్ఛమైన తాగునీటిని అందించడం





పంచాయతీ, తాగునీటి సరఫరా అధికారుల కనీస బాధ్యత అని గత దశాబ్ద కాలంగా ఫిల్టరేషన్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, పంప్హౌస్లో పాచి పేరుకుపోయి లీకేజీలు అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పంప్హౌస్ను శుభ్రపరచాలనీ డిమాండ్ చేశారు. నిలిచిపోయిన ఫిల్టరేషన్ వ్యవస్థను పునరుద్ధరించి, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి అని కూడా డిమాండ్ చేశారు.

?ఎస్డిపిఐ నాయకులు హుస్సేన్ మాట్లాడుతూ తాగునీటి సమస్యను తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టకుండా శాశ్వతంగా పరిష్కరించాలనీ అన్నారు. పంప్హౌస్ చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేసి అకతాయిల సంచారాన్ని అరికట్టాలని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా అధికారులు తక్షణమే యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

?ఈ క్షేత్రస్థాయి పరిశీలన కార్యక్రమంలో ఎస్డిపిఐ శ్రీశైలం అసెంబ్లీ అధ్యక్షులు అరిఫ్ హుస్సేన్ తో పాటు జనరల్ సెక్రటరీ మోయిన్, సెక్రటరీ తౌసీఫ్, కమిటీ సభ్యులు ఇంతియాజ్, ఫజులుల్లా, ఫయాజ్, హుస్సేన్ మరియు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

---

## అనారోగ్యంతో బాధపడుతున్న 8 మందికి
# బీసీ ఇందిరా ఆర్థిక భరోసా

బనగానపల్లె, అక్టోబర్ 6, పల్లెవెలుగు అనారోగ్యంతో బాధపడుతున్న 8 మంది



నిరుపేదలకు టిడిపి నియోజకవర్గ నాయకురాలు బీసీ ఇందిరారెడ్డి సొంత నిధులతో పింఛన్లను అందజేశారు. మంగళవారం పట్టణం లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతున్న 8 మందికి నెలవారీ పెన్షన్ను పంపిణీ చేశారు.ప్రతి నెలా ఏడుగురికి రూ.3 వేల చొప్పున, ఒకరికి రూ.2 వేల చొప్పున ఇందిరారెడ్డి ఆర్థిక సహాయం అందిస్తున్నారు. కైపా గ్రామానికి చెందిన ముగ్గురు, సంకలాపురానికి చెందిన ఇద్దరు, చెరువుపల్లెకు చెందిన ఇద్దరు, కొలిమిగుండ్లకు చెందిన ఒకరికి పింఛన్ అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చులు, ఇతర అవసరాల కోసం ఈ ఆర్థిక సహాయం కొంత మేరకు తోడ్పాటుగా ఉంటుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తన వంతు సహాయం నిరంతరం అందిస్తామని తెలిపారు.

## రైతుల ఇబ్బందులు గుర్తించి కంపచెట్లు
# తొలగించిన జనసేన నాయకులు

పోరుమామిళ్ల, అక్టోబర్ 6 ( పల్లె వెలుగు) పోరుమామిళ్ల పంచాయతీలోని మూల వీధి,



తంబావీధికి చెందిన రైతుల అభ్యర్థన మేరకు పంట పొలాలకు వెళ్లే దారిలో పేరుకుపోయిన కంపచెట్లను జనసేన పార్టీ నాయకులు తొలగించారు. సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారికి ఇరువైపులా కంపచెట్లు పెరగడంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న జనసేన నాయకులు వెంటనే స్పందించారు. తమ సొంత నిధులతో జేసీబీ సహాయంతో రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించి దారిని శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటపాటి వెంకటరామ్, శీలంశెట్టి లక్ష్మయ్య, గంగుల సుబ్బరాయుడు, రాళ్లపల్లి బాలనారాయణ, లక్కడి వంశీ, రామాయణపు రామ్మోహన్, సోమేశ్వర నాగరాజు, రాళ్లపల్లి వెంకటసుబ్బయ్య, రాళ్లపల్లి వెంకటేశ్వర్లు, బుర్ర వెంకటేశ్వర్లు, మేడిశెట్టి శ్రీనివాసులు, గుడిపాటి వెంకటేశ్వర్లు, రామాయపల్లి శ్రీనివాసులు, తోట శశి తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రత భేష్.. వ్యాపారులకు కమిషనర్ శభాష్

**- కొండారెడ్డి బురుజు ఫ్లవర్ మార్కెట్ స్వచ్ఛతపై కమిషనర్ సంతృప్తి**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కొండారెడ్డి బురుజు ఫ్లవర్ మార్కెట్ గతంలో అపరిశు



భ్రంగా ఉండేదో అందరికీ తెలిసిందే. నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మార్కెట్పై ప్రత్యేక దృష్టి సారించి పరిశుభ్రంగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా ప్రత్యేక ట్రాలీని ఏర్పాటు చేయడంతో పాటు, పారిశుధ్య కార్మికుడిని ప్రత్యేకంగా విధుల్లో నియమించారు. మార్కెట్ను పరిశుభ్రంగా ఉంచాలని వ్యాపారులకు పదేపదే సూచించినప్పటికీ మార్పు రాకపోవడంతో జరిమానాలు సైతం విధించారు.ఈ చర్యల ఫలితంగా ప్రస్తుతం ఫ్లవర్ మార్కెట్ పరిశుభ్రంగా రూపుదిద్దుకుంది. మంగళవారం కమిషనర్ మార్కెట్ను పరిశీలించి అక్కడి పరిశుభ్రతను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. శుభ్రతను పాటిస్తున్న వ్యాపారులను అభినందిస్తూ 'గుడ్' అంటూ ప్రశంసించారు.మార్కెట్ పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా చూసుకోవడంతో పాటు, వ్యాపారులు తమ దుకాణాల పరిసరాలను ప్రతిరోజూ శుభ్రంగా ఉంచుకోవాలని కమిషనర్ సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న పరిశుభ్రతను ఇదే విధంగా కొనసాగించాలని కోరారు.కాగా, అంతకుముందు కమిషనర్ వెంకటరమణ కాలనీలో పారిశుధ్య పనులు, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (జీటీఎస్), అలాగే కొండారెడ్డి బురుజు అన్న క్యాంటీన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, ఇన్స్పెక్టర్లు మునిస్వామి, వెహికల్ ఇన్చార్జి కురుబ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ మహిళ మృతి.



రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రం రుద్రవరం లోని ఎస్సీ కాలనీకి చెందిన శిరోమణి ( 28) అనే వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జయప్ప తెలిపారు. ఆయన వివరాల మేరకు సెప్టెంబర్ 21వ తేదీన ఆమె భర్త ప్రసాద్ ,అత్త వేధింపులు తాళలేక పురుగుల మందు తాగిందన్నారు. చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందిందన్నారు. మృతురాలుకు ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఆమె అన్న కేశాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## పసుపుల గ్రామంలో అంగన్వాడి సెంటర్ 1 లో అంగన్వాడి ఉత్సవం

బనగానపల్లె,అక్టోబర్ 6, పల్లెవెలుగు మండలంలోని పసుపుల గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్ ఒకటి నందు అంగన్వాడి ఉత్సవమును సి హెచ్ ఓ సంధ్య రాణి , ఏఎన్ఎం ఉమామహేశ్వరి, మహిళా పోలీస్ సుబ్బలక్ష్మి ల సమక్షంలో అంగన్వాడీ కార్యకర్త రోజా రమణి అంగన్వాడి ఉత్సవమును మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ సంధ్య రాణి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ మూడు నెలలు వచ్చినప్పటి నుంచి ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని వీటిని తీసుకోవడం వలన రక్తహీనత తగ్గుతుందన్నారు. రోజువారి ఆహారంలో పాలు, గుడ్లు కందిపప్పు, పెసరపప్పు చేర్చుకోవాలన్నారు. అంతే కాకుండా తాజా పండ్లైన అరటి దానిమ్మ ఆపిల్ తీసుకోవడం వలన శరీరానికి సరైనటువంటి పోషక విలువలు దొరుకుతాయి అన్నారు. బాలింతలు పాలు పడడానికి తగినన్ని నీళ్లు, మజ్జిగ, జావా మరియు చూపులు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ప్రోటీన్లు ఉండేటువంటి పప్పు, మాంసము, చేపలు ఎక్కువగా తినాలని కోరారు. పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు పుట్టబోయే బిడ్డ సరిగ్గా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళా పోలీస్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో బాల్యవివాహాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు.అంగన్వాడి కార్యకర్త రోజా రమణి మాట్లాడుతూ మూడు సంవత్సరాల వయస్సు వచ్చిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లో జాయిన్ చేస్తారని పిపి వన్ పిపి2 విద్యను ఆటపాటలతో అందిస్తూ, ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం గుడ్లు, పాలు, చిక్కీలు, రాగి జావా అందిస్తూ పిల్లల సేవలను అందిస్తామన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, యుక్త వయస్సు బాలికలకు పౌష్టికరమైన ఆహారాన్ని అంగన్వాడి సెంటర్ లో నుంచి అందిస్తూ సేవలను చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ సంధ్యారాణి, ఎంపీహెచ్ఏ -ఎఫ్ మహేశ్వరి,మహిళా పోలీస్ సుబ్బలక్ష్మి, ఆశ వర్కర్లు దమయంతి, మౌలాలి దేవి, రాజ్యలక్ష్మి, రాజగోపాలమ్మ, అంగన్వాడి ఆయా, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

## వీఆర్ఏల నిరవధిక సమ్మెకు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మద్దతు

బద్వేల్ అక్టోబర్ 6 ( పల్లె వెలుగు ):ఆంధ్రప్రదేశ్ వీఆర్ఏ జేఏసీ పిలుపు మేరకు వీఆర్ఏలు




చేపట్టిన నిరవధిక సమ్మెకు బద్వేల్ తాలూకా కార్యాలయం వద్ద మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.వీఆర్ఏలకు పే స్కేల్ వర్తింపజేయాలని, ప్రమోషన్లను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద అమలు చేసి డ్రైవర్లు, అటెండర్లు, వాచ్‌మెన్లుగా ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని వీఆర్ఏలు డిమాండ్ చేస్తున్నారని నాగార్జున రెడ్డి తెలిపారు.
స్వాతంత్ర్యానికి ముందు నుంచే గ్రామ నౌకర్లుగా పనిచేస్తూ గ్రామాల్లో జరిగే చిన్న సంఘటనలతో పాటు ప్రకృతి వైపరీత్యాల సమాచారాన్ని ముందుగా ప్రభుత్వానికి చేరవేసే బాధ్యతను వీఆర్ఏలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున వీఆర్ఏలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఐ

# సబ్సిడీతో శనగ విత్తనాల పంపిణీ.



రుద్రవరం. పల్లె వెలుగు : సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి సుమతి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ రుద్రవరం మండలానికి రబీ సీజన్ సంబంధించి 35% సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఒక క్వింటా శనగ విత్తనాల పూర్తి ధర 9000 రూపాయలు ఇందులో 35% రాయితీ 3150 పోగా రైతు వాటాగా 5,800 రైతు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్ కార్డు పొలం పాసుపుస్తకం,జిరాక్స్ లతో శనగసాగు చేసే ఆర్.నాగులవరం, ముత్తలూరు, మందలూరు, చిలకలూరు గ్రామాలకు చెందిన రైతులు సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలి




మహానంది, పల్లె వెలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందరూ అందిపుచ్చుకోవాలని నాబార్డ్ జిల్లా అభివృద్ధి అధికారి కె ఆర్ డి కార్తీక్ పేర్కొన్నారు. మంగళవారం మహానంది చెంచులక్ష్మి గూడెంలోని గిరిజనులకు నాబార్డ్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..నాబార్డ్ ద్వారా జరిగేటువంటి శిక్షణలు వృత్తివిద్య శిక్షణలు మొదలగు నేర్చుకొని కుటుంబాలు సుస్థిరమైన అభివృద్ధి సాధించాలన్నారు. పొదుపు గ్రూపులు క్రమం తప్పకుండా పొదుపు చేసుకుంటూ బ్యాంకుల యొక్క సహకారంతో రుణాలు తీసుకొని ఉత్పత్తిదారులుగా ఎదగాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ తిమ్మయ్య, అవార్డ్ సంస్థ సీఈవో రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్టోబర్ 7న నంద్యాల కలెక్టరేట్‌లో ఉద్యోగ మేళా.

*-అర్హత కలిగిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.*

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జిల్లా స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు విభాగం ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు నంద్యాల కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ హాలులో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో అపోలో టైర్స్ లిమిటెడ్ (ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్), టాటా ఎలక్ట్రానిక్స్ సంస్థలకు సంబంధించిన ఉద్యోగాల కోసం అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అపోలో టైర్స్‌లో డిప్లొమా, ఐటీఐ (ఎన్‌సీవీటీ తప్పనిసరి), డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అవకాశాలు ఉండగా,



అభ్యర్థుల వయస్సు 18 నుంచి 24 సంవత్సరాల మధ్య ఉండాలని తెలిపారు. శారీరక ప్రమాణాల్లో కనీసం 163 సెం.మీ. ఎత్తు, 50 కిలోల బరువు ఉండాలని సూచించారు.
అదేవిధంగా టాటా ఎలక్ట్రానిక్స్‌లో మొబైల్ అసెంబ్లీ విభాగంలో అసోసియేట్ ఉద్యోగాలకు 10వ తరగతి, 12వ తరగతి, డిప్లొమా, ఐటీఐ లేదా ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులని, 18 నుంచి 32 సంవత్సరాల వయస్సు కలిగిన వారు హాజరుకావచ్చని కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు రెజ్యూమ్/సీవీ, విద్యార్హతల ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు.
ఆసక్తి, అర్హత కలిగిన నిరుద్యోగ యువత ముందస్తుగా ఝఙంప్లొర్రీఏ.ఖఙూ.గ్రశీఴ.ఱఅ వెబ్‌సైట్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు అందుబాటులోకి వచ్చిన ఈ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగ ఎంపిక ప్రక్రియలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు.

# తీగ లాగితే డొంక కదిలింది: కర్నూలులో భారీ చోరీ గుట్టురట్టు!

**- మూడ్రోజుల్లోనే కేసు కొలిక్కి.. ఇద్దరు ఖిలేజాల ఆటకట్టించిన ×ఒ-టౌన్ పోలీసులు**
**- రూ. 20 లక్షల విలువైన 20 తులాల పసిడి, పల్సర్ బైక్ జప్తు**




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో తాళం వేసిన ఇళ్లే టార్గెట్.. క్షణాల్లో చేతివాటం.. లూటీ చేసిన సొత్తుతో జల్సాలు చేయాలనుకున్న కేటుగాళ్ల ఆట కట్టించారు కర్నూలు నాల్గవ పట్టణ (×ఒ-టౌన్) పోలీసులు! పట్టపగలే జరిగిన భారీ చోరీ మిస్టరీని కేవలం 72 గంటల్లోనే ఛేదించి నిందితుల మెడలు వంచారు. ఇద్దరు నిందితులను కటకటాల వెనక్కి నెట్టి, వారి నుంచి అపహరణకు గురైన రూ. 20 లక్షల విలువైన 20 తులాల బంగారు ఆభరణాలను నయాపైసా పోకుండా రికవరీ చేశారు.

అసలేం జరిగింది?

కొడుమూరు రోడ్డులోని సీతారామ వెంచర్‌లో నివాసముండే ఆలివేలు శ్రావణి అనే మహిళ ఇంట్లో ఈ నెల 3న దుండగులు చొరబడి భారీ చోరీకి పాల్పడ్డారు. బాధితురాలి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ×ఒ-టౌన్ సీఐ బి.వి. విక్రమ్ సింహా.. బిఎన్ఎస్ (దీటీూ) చట్టంలోని సెక్షన్లు 331(3), 305(ఖ) కింద కేసు నమోదు చేశారు. కేసును సవాల్‌గా తీసుకున్న పోలీస్ యంత్రాంగం, ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం వేట ప్రారంభించింది.

**ఫ్లైఓవర్ వద్ద పోలీసుల మెరుపు దాడి!**

హైదరాబాద్ హైవేపై వెంకటరమణ ఫ్లైఓవర్ సమీపంలో ఇద్దరు యువకులు పల్సర్ బైక్‌పై అనుమానాస్పదంగా సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. తప్పించుకునేందుకు యత్నించిన నిందితులను పోలీసులు చాకచక్యంగా చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.

**మైనర్‌ను చేరదీసి.. దొంగతనాలకు ఎగదోసి!**

పోలీసుల విచారణలో నిందితుల అసలు రూపం బయటపడింది. బుధవారపేట గౌరీ గోపాల్ ఆసుపత్రి వెనుక ఉన్న హబీబ్ ముబారక్ నగర్‌కు చెందిన షేక్ ఫైజాన్ (19) అనే యువకుడు, మరో 17 ఏళ్ల మైనర్ బాలుడితో కలిసి ఈ దొంగతనానికి పాల్పడినట్లు తేలింది. వీరి వద్ద నుంచి చోరీకి గురైన రూ. 20 లక్షల విలువైన 20 తులాల బంగారు నగలతో పాటు నేరానికి ఉపయోగించిన పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు.
కేసును వేగంగా ఛేదించి, ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని రెట్టింపు చేసిన సీఐ విక్రమ్ సింహా బృందాన్ని జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# కీసరలో మీసేవ--ఆధార్ సెంటర్లపై అధికారుల నజర్ ఎక్కడ?

**● ప్రభుత్వం గుర్తించిన కేంద్రాలెన్ని?**
**అనుమతులు లేని షాపులెన్ని? ●**
**ఇంటర్నెట్ సేవల పేరుతో నడుస్తున్న కేంద్రాలపై పర్యవేక్షణ ఉందా? ●**
**అనుమతులు లేని షాపులపై అధికారులు ఏం చేస్తారో వేచి చూడాలి!**




కీసర: పల్లె వెలుగు. ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు నిర్వహిస్తున్న మీసేవ, ఆధార్ కేంద్రాలు, ఇంటర్నెట్/ఆన్‌లైన్ సేవా కేంద్రాల నిర్వహణపై కీసర మండలంలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.
మండల పరిధిలో ప్రభుత్వం గుర్తించిన మీసేవ కేంద్రాలు ఎన్ని? అధీకృత ఆధార్ కేంద్రాలు ఎన్ని? సాధారణ ఇంటర్నెట్ షాపులు ఎన్ని? అనే వివరాలు ప్రజలకు స్పష్టంగా తెలియాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ సేవల పేరుతో ప్రజలు ఆయా కేంద్రాలను ఆశ్రయిస్తున్న నేపథ్యంలో ఏది అధికారిక కేంద్రం? ఏది సాధారణ ఇంటర్నెట్ షాప్? అన్నది ప్రజలకు స్పష్టంగా తెలిసేలా సంబంధిత గుర్తింపు వివరాలు, అందించే సేవలు, వర్తించే ఫీజుల వివరాలను కేంద్రాల్లో ప్రదర్శించాల్సిన అవసరం ఉంది.




ఫీజుల వసూళ్లపై నిఘా ఉందా?
ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల ప్రకారమే సేవలు అందిస్తున్నారా? ప్రతి సేవకు రసీదులు ఇస్తున్నారా? అదనపు మొత్తాలు వసూలు చేస్తున్నారా? అనే అంశాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఆధార్ సేవలు అధీకృత కేంద్రాల ద్వారానే జరుగుతున్నాయా? మీసేవ పేరుతో సేవలు అందిస్తున్న కేంద్రాలు అధికారికంగా గుర్తింపు పొందినవేనా? అనే విషయాలను సంబంధిత అధికారులు స్పష్టం చేయాలి.
అనుమతులు లేని షాపులపై చర్యలేంటి?
కీసర మండలంలో అధికారిక అనుమతులు లేకుండా ప్రభుత్వ సేవల పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేంద్రాలు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటిపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.
అధికారిక అనుమతులు ఉన్న కేంద్రాల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కేంద్రాలు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
అధికారుల తనిఖీల కోసం ఎదురుచూపులు!
కీసర మండలంలోని మీసేవ, ఆధార్, ఇంటర్నెట్/ఆన్‌లైన్ సేవా కేంద్రాలపై సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన సమయం ఆసన్నమైంది. ప్రభుత్వం గుర్తించిన కేంద్రాలెన్ని? అనుమతులు లేని కేంద్రాలెన్ని? నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు ఏం చేస్తారు? ఈ ప్రశ్నలకు అధికారుల చర్యలే సమాధానం చెప్పాలి. అనుమతులు లేని షాపులపై అధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి!

# బుక్కాపురంలో సీఆర్పీలకు శిక్షణ

మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బుక్కాపురం గ్రామంలోని పొదుపు లక్ష్మి ఐక్య సంఘం భవనంలో సిఆర్పిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మంగళవారం ఏపీఎం తిరుపాలిరెడ్డి ఆధ్వర్యంలో గోస్పాడు, మహానంది, నంద్యాల మండలాలకు సిఆర్పి లకు వన్ స్టాప్ ఫెసిలిటేషన్ పై సిఆర్పి లకు శిక్షణ ఇచ్చారు.ప్రాజెక్టు డైరెక్టర్ గారు వైవి శ్రీధర్ రెడ్డి.ఓఎస్ ఎఫ్ డిపిఎం బాబురావు మాట్లాడుతూ.. సిఆర్పీలు జీవనోపాధి కల్పనపై దృష్టి సారించాలని సూచించారు.పైలెట్ ప్రాజెక్టు కింద మొదలైంది కాబట్టి మంచి ఫలితాలు రావాలన్నారు. గ్రామస్థాయిలో ఎలాంటి సహకారం కావాలన్నా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సిఆర్పిల ద్వారా ఎంపిక చేయబడిన పేదవారికి మరో జీవనోపాధి కార్యక్రమం ఏర్పాటు చేసి, వారికి కావలసిన శిక్షణల ఏర్పాటు చేస్తామన్నారు.



# వ్యర్థాల నిర్వహణతో పర్యావరణ పరిరక్షణ

- రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల ద్వారా ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించి, వ్యర్థాల ప్రభావంతో పర్యావరణానికి కలిగే నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. మంగళవారం నగర శివార్లలోని గార్గేయపురం డంప్‌యార్డును పట్టాభి, కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పరిశీలించారు. అక్కడ నిర్మిస్తున్న వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌లను పరిశీలించి, పురోగతిపై ఆరా తీశారు. ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్‌ను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, వచ్చే నెల నుంచి ప్రాసెసింగ్ చేసేలా పనులు పూర్తి చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. కర్నూలు నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా దశాబ్దాలుగా గార్గేయపురం, జొహరాపురం డంప్‌యార్డుల్లో సుమారు 60 ఎకరాల విస్తీర్ణంలో పేరుకుపోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను బయో మైనింగ్ ద్వారా రెమీడియేషన్ చేస్తున్నట్లు తెలిపారు. పాత వ్యర్థాలను శాస్త్రీయంగా తొలగించడంతో పాటు భవిష్యత్తులో చెత్త డంపింగ్ సమస్య తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

చెత్త డంపింగ్‌కు శాశ్వత ముగింపు పలికి, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో గార్గేయపురం డంప్‌యార్డులో 15 ఎకరాల చేపడుతున్న ఈ ప్రాజెక్టులను అత్యంత



విస్తీర్ణంలో రూ.330 కోట్ల వ్యయంతో ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్య (పీపీపీ) విధానంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. ప్రస్తుతం పనులు పురోగతిలో ఉన్నాయని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఆధునిక వ్యర్థాల నిర్వహణలో భాగంగా 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ 200 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేసి, పునర్వినియోగానికి అనువుగా మార్చే విధంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు.

కర్నూలు నగరంలో ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని పట్టాభిరామ్ సూచించారు. ప్రాజెక్టుల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ, పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

కమిషనర్ చల్లా ఓబులేసు మాట్లాడుతూ.. డంప్‌యార్డుల్లో పేరుకుపోయిన లెగసీ వ్యర్థాల రెమీడియేషన్‌తో పాటు ఆధునిక వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తే కర్నూలు నగరానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. నగరాన్ని స్వచ్ఛమైన, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ప్రజారోగ్య సాంకేతిక ఇంజనీరింగ్ ఈఈ గుర్రప్ప యాదవ్, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ ఆటోలతో చెత్తసేకరణ మరింత పటిష్టం

- రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్





పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో కొత్తగా ఎలక్ట్రిక్ ఆటోలు అందుబాటులోకి రావడంతో ఇంటింటి చెత్తసేకరణ మరింత పటిష్టంగా జరుగుతోందని, ఇంటింటి చెత్తసేకరణపై ప్రజాభిప్రాయ సేకరణలో 5.6 శాతం మెరుగుదల నమోదైందని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. మంగళవారం వెంకటరమణ కాలనీలో విశాల్ మార్ట్ వెనుక, జొహరాపురం రోడ్డులో ఉన్న జీటీఎస్ స్టేషన్‌లను కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి పట్టాభిరామ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టాభిరామ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పర్యావరణహితంగా ఇంటింటి చెత్తసేకరణ చేపట్టడమే లక్ష్యంగా ఎలక్ట్రిక్ ఆటోలను తీసుకొచ్చామని, వాటి ఫలితంగా నగరాలు, పట్టణాల్లో ఇంటింటి చెత్తసేకరణ మెరుగుపడుతోందన్నారు. కర్నూలులో 5.6 శాతం మెరుగుదల నమోదవడం ఈ-ఆటోల పనితీరుకు నిదర్శనమన్నారు. 100 శాతం ఇంటింటి చెత్తసేకరణే లక్ష్యంగా నిర్ణీత మార్గాల్లో ఎలక్ట్రిక్ ఆటోలు తిరుగుతూ ప్రతిరోజూ ఇళ్ల వద్దకే చేరుకుని తడి, పొడి చెత్తను సేకరిస్తున్నాయన్నారు. ప్రతి రోజూ నగరంలో 225 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందని, ఇవన్నీ డంప్‌యార్డుకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, కమిషనర్ చల్లా ఓబులేసు ప్రత్యేక చొరవ తీసుకుని జీటీఎస్ స్టేషన్‌లను

ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కర్నూలు నగరానికి 91 ఆటోలు మంజూరు చేశామని, ఇప్పటికే 40 ఆటోలు వచ్చాయని, మిగిలినవి సైతం ఈ నెలాఖరులోగా వస్తాయన్నారు. నగరంలో ఉత్పత్తయ్యే చెత్తను ఎప్పటికప్పుడు రీసైక్లింగ్ చేసేందుకు గార్గేయపురం డంప్‌యార్డులో 9.5 ఎకరాల విస్తీర్ణంలో రూ.8 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని, ఈ ప్లాంట్ ద్వారా ప్రతిరోజూ 200 మెట్రిక్ టన్నుల చెత్తను శాస్త్రీయంగా రీసైక్లింగ్ చేసి పునర్వినియోగానికి అనువుగా మారుస్తామన్నారు. పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. మరో ఏడాదిన్నరలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ నిర్మాణం పూర్తవుతుందని, ఇలా 100 శాతం ఇంటింటి చెత్తసేకరణ నుంచి ఘన వ్యర్థాల నిర్వహణ వరకు రూ.కోట్ల రూపాయలు వెచ్చించి పూర్తిస్థాయి ప్రాజెక్టులను సమర్థవంతంగా చేపడుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

సంకల్పంతో ఇవన్నీ సాధ్యమవుతున్నాయన్నారు. రాబోయే మూడు నెలల్లో 100 శాతం ఇంటింటి చెత్తసేకరణ జరగబోతోందని, ప్రజలు సైతం తమ ఇళ్ల వద్దే హోం కంపోస్టింగ్ చేయాలని కోరారు. అనంతరం జొహరాపురం డంప్‌యార్డులో బయోమైనింగ్ ప్రక్రియను పరిశీలించారు. బయోమైనింగ్ పూర్తయిన స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించుకునేలా స్థానిక ప్రజాప్రతినిధుల సూచనల ప్రకారం ప్రణాళికలు రూపొందించుకోవాలని, మిగిలిన 1.18 లక్షల మెట్రిక్ టన్నుల బయోమైనింగ్‌ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, పబ్లిక్ హెల్త్ ఎంఈ గుర్రప్ప యాదవ్, నగరపాలక ఎంఈ గిరిరాజ్, డీఈఈ పవన్ కుమార్ రెడ్డి, ఏఈ వైష్ణవి, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం.

రుద్రవరం. పల్లె వెలుగు : రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ సీతల్ బేస్ క్యాంప్ దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు రేంజ్ అధికారి ముర్తుజా వలి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా డిడి పిటిసి. చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రవరం సబ్ డీఎఫ్ ఎస్.బి. శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో 'ఆవాసాల అనుసంధానం - వృద్ధి చెందుతున్న వన్యప్రాణులు' అనే ఇతివృత్తంతో 72వ వన్యప్రాణి వారోత్సవాలను నిర్వహించామన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో అటవీ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్న కృషిని మరియు సేవలను



గౌరవించే ఉద్దేశంతో, అహోబిలం సెక్షన్‌లోని చీతల బేస్ క్యాంప్' వద్ద వైద్య శిబిరాన్ని నిర్వహించామన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అహోబిలం డాక్టర్ లిఖిత్ రెడ్డి అసిస్టెంట్ సివిల్ సర్జన్ సిబ్బందితో అటవీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. అనంతరం రుద్రవరం రేంజ్ లోని చీతల్, సాంబార్, పైథాన్, ఫాల్కన్ , చౌసింగ, వల్చర్ బేస్ క్యాంప్ ప్రొటెక్షన్ వాచర్‌లకు వైద్య కిట్‌లను పంపిణీ చేయడం జరిగింది. ఈ వైద్య శిబిర సదుపాయాన్ని రుద్రవరం రేంజ్ సిబ్బంది మరియు ప్రొటెక్షన్ వాచర్స్ వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్లు పి మాబుఖాన్, వి.జేమ్స్ పాల్ , శ్రీనివాసులు బీట్ ఆఫీసర్లులు ఈ.సురేంద్ర గౌడ్, ఓ.నరసింహారెడ్డి , వీఎస్ నాగ హుస్సేనయ్య రేంజ్ ప్రొటెక్షన్ వాచర్స్ ప్రాథమిక వైద్య కేంద్రశీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలి.

ఆదోని (పల్లెవెలుగు): ఆశా వర్కర్లకు కనీస వేతనం పెంచడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథికి ఆశా వర్కర్లు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర ఆశా వర్కర్ల యూనియన్ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం ఈ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివలక్ష్మి, సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బి.తిప్పన్న, పి.ఎస్.గోపాల్, మండల అధ్యక్ష, కార్యదర్శులు జె.రామాంజనేయులు, బి.వీరారెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆశా వర్కర్ల వేతనాలు పెంచుతామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయినా వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తోందని పేర్కొన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు అన్ని రకాల సెలవులు మంజూరు చేయడంతో పాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ప్రమాదవశాత్తు ఆశా వర్కర్ మృతి చెందిన సందర్భాల్లో రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు అదేవిధంగా దహన సంస్కార ఖర్చులు అందించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వేతనాల పెంపుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లత, రాజేశ్వరి, లావణ్య, సుకన్యతో పాటు పట్టణ, మండల ప్రాంతాలకు చెందిన ఆశా వర్కర్లు నాగలక్ష్మి, వెంకటలక్ష్మి, మంజమ్మ, జ్యోతి, ధనలక్ష్మి, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు--హైదరాబాద్ ప్రధాన రహదారిపై అక్రమ పార్కింగ్‌పై ట్రాఫిక్ పోలీసుల కొరడా

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తా పరిసరాలు మరియు హైదరాబాద్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న వాహనాలపై



పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్), కర్నూలు డీఎస్పీ రవీంద్ర ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు చేపట్టారు.

ప్రధాన రహదారిపై ఇష్టారాజ్యంగా కార్లు పార్క్ చేయడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడి, నిత్యం ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై స్పందించిన ట్రాఫిక్ పోలీసులు మంగళవారం బళ్లారి చౌరస్తా, హైదరాబాద్ రోడ్డు ప్రాంతాల్లో నిలిపిన కార్లను గుర్తించి, వాటిని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అనంతరం ఆయా వాహనాల యజమానులకు స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రధాన రహదారులపై, రద్దీ ప్రదేశాలలో వాహనాలు నిలిపి ప్రజలకు, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ఉల్లంఘిస్తే మోటార్ వాహనాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ హెచ్చరించారు. ట్రాఫిక్ సజావుగా సాగేందుకు వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మరో వివాహానికి ఆర్థిక సహాయం.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం.

- ప్రార్థించే పెదవుల కన్నా సాహాయం చేసే చేతులు మిన్న.
- 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు నివాసం ఉంటున్న షేక్ మున్నీ కూతురు వివాహానికి 5000/-రూపాయలు ఆర్థిక సహాయం 38వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు అందజేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ వార్డు నందు ఎవరి వివాహం జరిగినా ఎవరు మరణించిన వారి కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయం చేయడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం దాదాపుగా మూడు సంవత్సరాలు నుంచి అమలు చేస్తున్నాం అని ఆయన అన్నారు. అదేవిధంగా మా వార్డు నందు నివాసం ఉంటున్న మంగలి పెద్దయ్య సతీమణి మంగలి కమలమ్మ ఈరోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందింది వారి కుటుంబానికి కూడా 5000/- రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కుమ్మరి కోటేశ్వరుడు,కల్కి రాఘవేంద్ర,జనసేన అబ్దుల్ బాషా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.న్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ఎస్ డి పి ఐ నాయకులు ఏజెస్ హుస్సేన్, పి డి ఎస్ యు నాయకులు రాంబాబు, వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులికొండన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, మస్తాన్, సిపిఐఎం రైతు విభాగం నాయకులు సురేష్, మహమ్మద్ ఫర్వేజ్, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com

# చిందుకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ లో పోషణ ఉత్సవం కార్యక్రమం..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల



మండలం చిందుకూరు గ్రామంలో అంగన్వాడి సెంటర్ నందు అంగన్వాడి ఉత్సవమును అంగన్వాడి సూపర్వైజర్ కళావతి,మరియు అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు వసంతలక్ష్మి సమక్షంలో అంగన్వాడి ఉత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ ప్రతి గర్భిణీ మూడు నెలలు వచ్చినప్పటి నుంచి ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని వీటిని తీసుకోవడం వలన రక్తహీనత తగ్గుతుందన్నారు. రోజువారి ఆహారంలో పాలు, గుడ్లు కందిపప్పు, పెసరపప్పు చేర్చుకోవాలన్నారు. అంతే కాకుండా తాజా పండ్లైన అరటి దానిమ్మ ఆపిల్ తీసుకోవడం వలన శరీరానికి సరైనటువంటి పోషక విలువలు దొరుకుతాయి అన్నారు. బాలింతలు పాలు పడడానికి తగినన్ని నీళ్లు, మజ్జిగ, జావా మరియు చూపులు ఎక్కువగా తీసుకోవాలని కోరారు. ప్రోటీన్లు ఉండేటువంటి పప్పు, మాంసము, చేపలు ఎక్కువగా తినాలని కోరారు. పౌష్టికారమైన ఆహారాన్ని తీసుకున్నప్పుడు పుట్టబోయే బిడ్డ సరిగ్గా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. యూనియన్ అధ్యక్షురాలు వసంతలక్ష్మి మాట్లాడుతూ సమాజంలో బాల్యవివాహాలు పెరిగిపోతున్నాయని వాటిని అరికట్టాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు.అంగన్వాడి కార్యకర్త కుమారి మాట్లాడుతూ మూడు సంవత్సరాల వయస్సు వచ్చిన పిల్లల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ సెంటర్లో జాయిన్ చేస్తారని పిపి వన్ పిపి2 విద్యను ఆటపాటలతో అందిస్తూ, ప్రతిరోజు పౌష్టికరమైన ఆహారం గుడ్లు, పాలు, చిక్కీలు, రాగి జావా అందిస్తూ పిల్లల సేవలను అందిస్తామన్నారు. బాలింతలు, గర్భిణీ స్త్రీలు, యుక్త వయస్సు బాలికలకు పౌష్టికరమైన ఆహారాన్ని అంగన్వాడి సెంటర్ లో నుంచి అందిస్తూ సేవలను చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి ఆయా, బాలింతలు, గర్భవతులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతినిధిని 65 రోజులుగా జైలులో ఉంచడం దుర్మార్గం.

**● ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షిపై కేసులు ఎత్తివేసి తక్షణమే విడుదల చేయాలి. ● మీడియా ప్రతినిధులపై దాడులను అరికట్టాలి: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.**

ఆలూరు, అక్టోబర్ 6 (పల్లెవెలుగు): ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బి. విరూపాక్షిపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఎత్తివేసి, ఆయనను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన లేఖ రాశారు. ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీ కార్యకర్తల మధ్య చోటుచేసుకున్న వివాదం నేపథ్యంలో ఎమ్మెల్యే బి. విరూపాక్షిని పోలీసులు అరెస్ట్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారని రామకృష్ణ పేర్కొన్నారు. ఆయనతో పాటు మరో 44 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే విరూపాక్షి గత 65 రోజులుగా జైలులో ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు.




వివాదరహితుడిగా ఉన్న ప్రజాప్రతినిధిపై అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఒక ప్రజాప్రతినిధిని 65 రోజుల పాటు జైలులో నిర్బంధించడం సమంజసం కాదని పేర్కొన్నారు. స్థానిక ప్రజా సమస్యలపై నిర్వహించిన మీడియా సమావేశం నేపథ్యంలో ఎమ్మెల్యే విరూపాక్షిని డీఎస్పీ బెదిరించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.

ఎమ్మెల్యేపై నమోదు చేసిన కేసులను ఎత్తివేసి, తక్షణమే విడుదల చేయాలని, ఆయనను బెదిరించిన డీఎస్పీపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రామకృష్ణ డిమాండ్ చేశారు.

మీడియాపై దాడులను అరికట్టాలి కర్నూలు జిల్లాలో మాఫియా ఆగడాలు పెరిగిపోతున్నాయని రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. మాఫియా అక్రమాలను వెలుగులోకి తీసుకువస్తున్న ఎన్‌టీవీ, ఈనాడు విలేకరులపై దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. మీడియా ప్రతినిధులపై జరుగుతున్న దాడులను సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, కర్నూలు జిల్లాలో మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే మీడియాకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రామకృష్ణ స్పష్టం చేశారు.

# ఆస్పరి, దేవనకొండలను కరువు మండలాలుగా ప్రకటించాలి.

**కర్నూలు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి.**



ఆలూరు, అక్టోబర్ 6 (పల్లె వెలుగు): ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి, దేవనకొండ మండలాలను రెండో విడత కరువు మండలాల జాబితాలో చేర్చాలని కోరుతూ ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆధ్వర్యంలో ఆయా మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు మంగళవారం కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ.. జూలై మొదటి వారంలో కురిసిన వర్షాలు మినహా దాదాపు రెండున్నర నెలలుగా సరైన వర్షపాతం లేకపోవడంతో ఆస్పరి, దేవనకొండ మండలాల్లో పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలకు ఆశించిన స్థాయిలో దిగుబడి రాక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు ౖతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆస్పరి, దేవనకొండ మండలాలను రెండో విడత కరువు మండలాల జాబితాలో చేర్చి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. రైతులకు అవసరమైన సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ బిల్లేకల్లు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మల్లేపల్లి రంగుడు, దేవనకొండ మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్, ఆస్పరి మండల కన్వీనర్ కురువ గోవిందప్ప, దేవనకొండ సొసైటీ చైర్మన్ రాజశేఖర్ గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణ యాదవ్, మార్కెట్ యార్డు డైరెక్టర్ సుదర్శన్ యాదవ్, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్, ఆకుల వీరేష్, వెంకటస్వామి గౌడ్, కప్పట్రాళ్ల మల్లికార్జున, సురేంద్ర నాయుడు, వెంకటరెడ్డి, శేషిరెడ్డి, వన్నూరప్ప, కాకర్ల శాంతకుమార్, మాచపురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్లలోనిపొడిచెత్త పోయండి ప్రోత్సాహ బహుమతిపొందండి.

### మండల అధికారులు

దొర్నిపాడు అక్టోబర్ 6 పల్లె వెలుగున్యూస్ ఇళ్లల్లోనిపొడిచెత్తనుపంచాయతీ లకు అందించి ప్రోత్సాహ బహుమతులు పొందేందుకు టోకెన్ తీసుకుని విలువైన వస్తువులు గెలుచుకోండిఅని దొర్నిపాడు మండలప్రజలకు మండల అధికారులు పిలుపు నిచ్చారు, మంగళ వారం మండలం లోని దొర్నిపాడు గ్రామంలో దసరా పండుగ ధమాకా సందర్భంగా స్వచ్ఛ రథ కార్యక్రమాన్ని స్వర్ణ గ్రామ వార్డ్ సచివాలయాలకు చెందిన డిప్యూటీ ఎంపీడీ ఓ లు శివప్రసాద్ ,చంద్రమౌళి, లు కార్యక్రమాన్ని నిర్వహించారు.



వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీ లు పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాల నే ఉద్దేశ్యంతో స్వచ్ఛ రథం ద్వారా ప్రతి ఇంటింటికీ తిరిగి పొడి చెత్త సేకరణ,పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహ కల్పించాలని పంచాయితీసిబ్బందినిఆదేశించారు. 3 కిలోల నుంచి 10 కేజీలకు పైగా పొడి చెత్తను పంచాయతీకి అందించిన వారికి లక్కీ డ్రాలో పాల్గొనడానికి ప్రత్యేక కూపన్ ఇస్తామన్నారు.దసరాపండుగను పురస్కరించుకుని లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులుఅందజేస్తామన్నారు ,లక్కీ డ్రా అక్టోబర్ 26 వ తేదీ నిర్వహిస్తారు.గెలుపొందిన వారికి మొదటి బహుమతి గా కుక్కర్, రెండవ బహుమతిగా కెటిల్,మూడవ బహుమతిగా మిల్టన్ లంచ్ బాక్స్ సెట్, ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు.అక్టోబర్ నెల 25 వరకు పొడి చెత్త అందించ వచ్చునని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినఈవినూత్న అవకాశాన్ని గ్రామస్తులందరూవినియోగించుకుని తమ ప్రాంతాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శులు నాగార్జున స్వచ్ఛరథం సారధి రాజు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

---

# అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ కు కనీస వేతనం అమలు చేయాలి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ సమస్యలు



పరిష్కరించాలని,అంగన్వాడి వర్కర్స్ కు కనీస వేతనం 32000 ఇవ్వాలని,అంగన్వాడి వర్కర్స్ కు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, సి ఐ టి యు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో న్యాయశాఖ మంత్రి ఫరూక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలితమ్మ, సిఐటియు అనుబంధం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావమ్మ,జిల్లా కార్యదర్శి జులేఖ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చౌడేశ్వరి, ఏఐటీయూసీ నంద్యాల సిటీ కార్యదర్శి ధనుంజయ్, సిఐటియు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నిర్మల, షేభ రాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న క్యాబినెట్ సమావేశాల్లో అంగన్వాడి వర్కర్స్ వేతనాలు పెంచకపోతే, సంక్షేమ పథకాలు అమలు చేయకపోతే ఏఐటీయూసీ, సిఐటియు, ఐ ఎఫ్ టి యు అనుబంధ అంగన్వాడి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని తీవ్రతరమైన ఉద్యమంలోకి వెళ్తామని వారు హెచ్చరించారు.

# గ్రామపంచాయతీ వారు పట్టించుకోవడం లేదు , జిల్లా కలెక్టర్ మీరైనా స్పందించండి.

-రాయమాలపురం గ్రామస్తులు.





పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల మండల పరిధిలోని రాయమాలపురం అభివృద్ధిలో భాగంగా ఊరి మొదటి నుండి ఊరు లోపలి వరకు కాలువలు సిమెంట్ రోడ్డు వేశారు. కాల్వకు సిమెంటు రోడ్డుకు మధ్యలో కాల్వ వెంబడి పెద్ద గుంత మట్టితో పూడ్చకుండా అలాగే వదిలేశారు. రోడ్డు మధ్యలో డివైడర్ కోసం వదిలిన స్థలంలో గుంతలా ఉంది రాత్రి సమయంలో వాహనదారులు పొరపాటున ఏదైనా జరగరానిది జరిగితే ప్రాణాలు కోల్పోవాల్సిందే. అలాంటి ప్రమాదాలు జరగకముందే సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామపంచాయతీ వారిని సమస్య పరిష్కరించమని అడిగితే మాకు సంబంధం లేదు స్పెషల్ ఆఫీసర్లుకు ఫిర్యాదు చేయాలని చెప్పడం జరిగింది. గౌరవనీయులైన మహారాజశ్రీ జిల్లా కలెక్టర్ మీరైనా స్పందించి కాల్వ వెంట గుంతను మట్టితో పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# దసరా ఉత్సవాలకు టిడిపి నేత భార్గవరామ్ ను ఆహ్వానించిన ఆర్యవైశ్య సంఘం

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 6 పల్లె వెలుగు ఆళ్లగడ్డ పట్టణంలోని అమ్మవారి శాలలో ఈనెల



11 నుండి ప్రారంభమయ్యే శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఆళ్లగడ్డ టిడిపి సీనియర్ నాయకులు భార్గవరామ్ ను ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన అమ్మవారి శాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేవిశెట్టి హరీష్ బాబు సంఘ సభ్యులు మంగళవారం ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేశారు దసరా ఉత్సవాలకు తప్పనిసరిగా అవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బైసాని రవి ప్రకాష్ ఉపాధ్యక్షులు గూండా నాగ ప్రదీప్, ఆలువాల శివ చరణ్, నిచ్చెనమెట్ల రామయ్య ,కోశాధికారి రేపాకుల శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బన్నీ ఉత్సవాల్లో ఆయుధాలకు తావులేదు



హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 06 మండల పరిధిలోని మూనమాన్ గొంది గ్రామంలో రాబోయే దసరా బన్నీ ఉత్సవాలను పురస్కరించుకుని హోలగుంద ఎస్సై దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బన్నీ ఉత్సవాలను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో, సోదరభావంతో జరుపుకోవాలని సూచించారు. బన్నీ కర్రలకు ఇనుప రింగులు, ఇతర రకాల ఆయుధాలను అమర్చుకుని ఉత్సవాలకు వెళ్లవద్దని హెచ్చరించారు. గొడవలకు దూరంగా ఉండి, ప్రాణాలకు ముప్పు తెచ్చుకునే చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని బాధ్యతగా వ్యవహరించాలని, చిన్నపాటి వివాదాల కోసం భార్యా పిల్లలను అనాథలుగా చేయొద్దని హితవు పలికారు.

# పైసా లేవో ...హమారా జమీన్ చోడో ..



**● ప్రజా ఆస్తుల పరిరక్షణకై నంద్యాలలో భారీ "ప్రజా భిక్షాటన" కార్యక్రమం. ● ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువత, కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు. ● అఖిలపక్ష ఐక్యవేదిక.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ?ప్రభుత్వ అనాలోచిత, ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ నంద్యాల అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 9 శుక్రవారంనాడు నంద్యాల గాంధీ చౌక్ వద్ద ఉదయం 9.30 గంటలకు వినూత్న రీతిలో "ప్రజా భిక్షాటన" కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ప్రకటించారు.

ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రాగంణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ తరలింపు, నూనెపల్లె మార్కెట్ యార్డు భూమిలో తెలుగుదేశం పార్టీకి కేటాయించిన రెండు ఎకరాల భూ కేటాయింపు రద్దు అంశాలపై మంగళవారం నంద్యాల పట్టణంలోని రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయంలో ఐక్యవేదిక నాయకులు సమావేశం అయి భవిష్యత్ కార్యక్రమాన్ని ప్రకటించారు.

ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ..

రైతాంగ అభివృద్ధికి దోహదపడే మార్కెట్ యార్డు లో రాజకీయ పార్టీకి భూ కేటాయింపు రద్దు చేయాలనీ, ఆర్ ఏ ఆర్ ఎస్ లో వున్న తాత్కాలిక కలెక్టరేట్ ను తరలించాలని కోరుతూ అఖిలపక్ష ఐక్యవేదిక

గత రెండు నెలల నుంచి అనేక రూపాలుగా ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం నుంచి ఏ స్పందనా రాకపోవడం విచారకరమని అన్నారు.

ఈ నేపథ్యంలో పాలకుల కళ్ళు తెరిపించడానికి, పై ప్రజా ఆస్తులను పరిరక్షించడానికి ప్రజా భిక్షాటన కార్యక్రమం చేపడుతున్నామని ప్రకటించారు.

?నూనెపల్లి మార్కెట్ యార్డుకు చెందిన రెండు ఎకరాల భూమిని సంవత్సరానికి ఎకరాకు వేయు రూపాయలకు తెలుగుదేశం పార్టీకి 33 సంవత్సరాల సుదీర్ఘ కాలానికి కేటాయించడం ద్వారా ప్రభుత్వానికి లభించేది కేవలం ?66,000 మాత్రమేనని అఖిలపక్ష నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

విలువైన ప్రభుత్వ భూములను అడ్డగోలుగా కట్టబెట్టడాన్ని నిరసిస్తూ, ఆ కేటాయించిన ?66,000 మొత్తంతో పాటు, నంద్యాల వ్యవసాయ పరిశోధనా కేంద్రం నుండి తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించేందుకు అవసరమైన నిధులను ప్రతీకాత్మకంగా ప్రజల నుంచి భిక్షాటన ద్వారా విరాళాలుగా సేకరించి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు తెలిపారు.

? ప్రజా ఆస్తులను రాజకీయ పార్టీ లకు కట్టబెట్టే ధోరణిని సహించేది లేదనీ, ఇది అధికార పార్టీ అధికారిక భూ కబ్జా అనేనని దుయ్యబట్టారు.

నూనెపల్లె మార్కెట్ యార్డు, వ్యవసాయ పరిశోధన స్థానం పరిరక్షణ అనేది వ్యవసాయంగా అభివృద్ధికి అత్యంత కీలకమనీ, వ్యవసాయం కుంటుపడితే ప్రజల ఆహార భద్రతకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది కాబట్టి ప్రజల ఆహార భద్రత కోసం వ్యవసాయ రంగ అభివృద్ధికి కీలకమైన మార్కెట్ యార్డ్ ను, నంద్యాల వ్యవసాయ పరిశోధనలను పరిరక్షించాల్సిన అవసరం ఉందని నాయకులు స్పష్టం చేసారు. నంద్యాల ప్రజల ఆకాంక్షలను, ప్రజా సంకల్పాన్ని చాటిచెప్పేందుకు ఈ భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని స్పష్టం చేశారు.

?ఈ ప్రజాపోరాటంలో నంద్యాల పట్టణ ప్రజలు, రైతులు, విద్యార్థులు, యువకులు, కార్మికులు మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి, ఐక్యవేదిక కన్వీనర్ ఏరువ రామచంద్రారెడ్డి, ఎస్ డి పి ఐ నాయకులు ఏజెస్ హుస్సేన్, పి డి ఎస్ యు నాయకులు రాంబాబు, వాల్మీకి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బోయ పులికొండన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, మస్తాన్, సిపిఐఎం రైతు విభాగం నాయకులు సురేష్, మహమ్మద్ ఫర్వేజ్, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధులు, వికలాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

హోళగుంద పల్లె వెలుగు అక్టోబర్ : 06 అనాథ వృద్ధులు, నిరుపేదలు, వికలాంగులకు అండగా నిలుస్తూ స్వామి వివేకానంద ట్రస్ట్ ఆదోని, భారత్ యూత్ అసోసియేషన్



హోళగుంద ఆధ్వర్యంలో 57వ నెలగా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన హోటల్ ఈరన్న, ఎర్రమ్మ దంపతులకు, మార్లమడికి గ్రామానికి చెందిన వృద్ధురాలు రాధమ్మతో పాటు గ్రామానికి సేవలందిస్తున్న గుర్కా నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకులను అందజేశారు.

అలాగే మండల పరిధిలోని అర్హులైన నిరుపేదలు, వికలాంగులను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు ప్రతి నెలా నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సేవా కార్యక్రమం ప్రతి ఒక్కరి సహకారంతో నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు.

## రెండోసారి ఎన్నికైన చైర్మన్ సి భీమన్న కు,

**శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు.,,,,,**



నందవరం పల్లె వెలుగు అక్టోబర్0 6 నందవరం మండలంలో కస్తూరిబా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా రెండోసారి సి భీమన్న ఎన్నికైన సందర్భంగా పాత్రికేయ బృందం వారికి శాలువా తో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి జర్నలిస్ట్ సి భీమన్న విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు. అలాగే పాఠశాల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందించినందుకు మరొక్కసారి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి భీమన్న, పార్థు, ఎర్రన్న, అరవింద్ గౌడ్, రాజు,ఈరన్న, రుక్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన డీఎస్పీ శ్రీనివాస్ కి,

**సమతా సైనిక్ దళ్ జిల్లా కమిటీ స్వాగతం,,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు అక్టోబర్ 6 ఎమ్మిగనూరు నూతన డీఎస్పీ (ఎస్‌డీపీఓ)గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ ని సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు పరమేష్



ఆధ్వర్యంలో జిల్లా కమిటీ కడివేళ్ల రాముడు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, స్వాగతం పలికారు. ఎమ్మిగనూరు ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, బాధితులకు న్యాయం అందేలా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి, ఎమ్మిగనూరు ప్రాంతానికి మరిన్ని సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పరమేష్ గారు మాట్లాడుతూ, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో పోలీసు శాఖ పాత్ర కీలకమని పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు సమతా సైనిక్ దళ్ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.

# రైతు కరువు కేక.. కరువు మండలాలుగా ప్రకటించాలి.

ఆలూరు, అక్టోబర్ 6(పల్లె వెలుగు): ఆస్పరి, మండలాల్లో సాగు ప్రశ్నార్థకంగా మారిందని,



దేవనకొండ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని కోరుతూ టీడీపీ సీనియర్ నాయకుడు, ఆలూరు నియోజకవర్గ ఆస్పరి మండలం కైరుప్పల గ్రామం టీడీపి సీనియర్ నాయకులు కె. వరప్రసాద్ (బాబు) జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రెండు మండలాల్లో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వర్షాలు సకాలంలో కురవకపోవడంతో ఆస్పరి, దేవనకొండ వేరుశనగ, పత్తి, ఆముదం, సజ్జ తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. సాధారణ వర్షపాతం కంటే 50 శాతానికి పైగా లోటు వర్షపాతం నమోదవుతున్న పరిస్థితుల్లో రైతులు పెట్టుబడులు పెట్టి పంటలను సాగు చేసినా ఆశించిన దిగుబడులు వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. పంటలు వేసినప్పటికీ 4 నుంచి 6 వారాల పాటు వర్షాలు లేకపోవడంతో వర్షాధార పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు కూడా తగ్గిపోవడంతో సాగునీటితో పాటు తాగునీటి సమస్యలు తీవ్రతరమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

కరువు పరిస్థితుల కారణంగా రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించడంతో పాటు పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి సహాయ చర్యలను అమలు చేయాలని కోరారు. అలాగే రైతులకు పంట నష్టపరిహారం, రుణ సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఆస్పరి, దేవనకొండ మండలాలను కరువు మండలాల జాబితాలో చేర్చి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను పెంచి, తాగునీటి సౌకర్యాలు మెరుగుపరచాలని కూడా విజ్ఞప్తి చేశారు. రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణమే కరువు పరిస్థితులను అంచనా వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కె. వరప్రసాద్ (బాబు) కోరారు. రైతులకు అండగా నిలిచి, పంట నష్టాల నుంచి వారిని గట్టెక్కించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

# పల్లెపండుగ--3.0తో అభివృద్ధి పనులకు శ్రీకారం,

**రూ.3.30 కోట్లతో డ్రైనేజీ, సీసీ రోడ్లకు భూమి పూజ,,,,,,**





నందవరం పల్లె వెలుగు అక్టోబర్ 6 నందవరం మండలంలోని వివిధ గ్రామాల్లో పల్లెపండుగ--3.0 కార్యక్రమం ద్వారా మంజూరైన అభివృద్ధి పనులకు ఘనంగా భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఈ పనులకు శ్రీకారం చుట్టారు.

తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ నందవరం మండలంలోని నదీ కైరవడి, గంగవరం, పెద్ద కొత్తిలి, చిన్న కొత్తిలి, గురుజాల, రాయచోటి, పేట, పూల చింత గ్రామాల్లో డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు సుమారు రూ.3 కోట్ల 30 లక్షల నిధులతో భూమి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపడుతోంది. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులు తగ్గడంతో పాటు గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడనుంది. రోడ్ల నిర్మాణంతో ప్రజల రాకపోకలకు మరింత సౌకర్యం కలగనుంది. పల్లె పండుగ-1 పల్లె పండుగ -2 రెండు విడతల్లో రూ.8 కోట్ల 50 లక్షలు అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరిగింది. నందవరం మండలంలోని ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

గ్రామాల అభివృద్ధికి

ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత పల్లెపండుగ--3.0 కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలకు అవసరమైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలు, తాగునీటి సౌకర్యాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా గ్రామాలను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి జరుగుతోంది.

అభివృద్ధి పనులకు భూమి పూజ జరగడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతుల పనులు ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామాల్లో రహదారులు మెరుగుపడటంతో పాటు పారిశుధ్య సమస్యలు పరిష్కారమవుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని నాయకులు తెలిపారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి, పనులు ప్రారంభించేలా కృషి చేసిన ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి కి, కూటమి ప్రభుత్వానికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం కన్వీనర్ కాశీం వలి సొసైటీ చైర్మన్ గోపాల్ యూనిట్ ఇంచార్జ్ బండే గురుస్వామి పంచాయతీరాజ్ ఏఈ కే నరసింహులు క్లస్టర్ వన్ ఇంచార్జ్ కురువ విరేష్ కో క్లస్టర్ ఇంచార్జ్ సుధీర్ యూనిట్ ఇంచార్జ్ డబ్బా ఈరన్న మిట్ట సోమపురం వీరేష్ మండలం ప్రధాన కార్యదర్శి లిబ్రహ్మానంద రెడ్డి మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి గంగవరం కృష్ణ శాంతి రాజు పెద్దకొత్తిలి సోమన్న ఆదిశేషు సూరి , చిన్న కొత్తిలి సత్య రెడ్డి పరశురాం గురుజాల రాజేష్ రెడ్డి జై రాముడు , మిట్ట సోమపురం లింగన్న రామలింగడు , పేట సామెల్ , ఉదయ్ గౌడ్, పూల చింత షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే మండల నాయకులు, టీడీపీ కార్యకర్తలు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

అభివృద్ధి పనులతో పల్లెల్లో కొత్త వెలుగులు

పల్లెపండుగ 3.0తో గ్రామాల అభివృద్ధికి మరో ముందడుగు పడింది.రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతులు మెరుగుపడటంతో నందవరం మండలంలోని గ్రామాలు మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగనున్నాయి.

------------------------------------------